నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 15, అక్టోబర్ 2023 16 పేజీలు

## ప్రజావాణి కార్యక్రమం రద్దు : కలెక్టర్



ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ : కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల షెడ్యూల్ జారీచేసి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున సోమవారం నిర్వహించనున్న ప్రజా వాణీ కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్ ఒక ప్రకటన లో తెలిపారు.డిసెంబర్ 5 వరకు ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ప్రజా వాణి రద్దు చేసినట్లు ఆయన ఈ ప్రకటనలో తెలిపారు.

# బతుకమ్మ వేడుకలు షురూ





- రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చిన మహిళలు
- ఆకర్షణీయంగా నిలిచిన బతుకమ్మలు
- తెలంగాణ రాష్ట్ర పండుగ



ప్రభాతవార్త సూర్యాపేట : తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ. తెలంగాణ అస్థిత్వం బతుకమ్మలోనే ఉంది. తెలంగాణ గడ్డపై బతుకమ్మ వేడుకలను దశాబ్దాలుగా జరుపుకుంటున్నారు. ఈ పండుగ జరుపుకోవడానికి ఎన్నో కథలు ప్రచారంలో ఉన్నాయి. ప్రతి సంవత్సరం శీతాకాలం తొలిరోజుల్లో బతుకమ్మ పండుగ వస్తుంది. ఆశ్వయుజ మాసం అమావాస్య రోజున ఎంగిలి పువ్వుతో ప్రారంభమయ్యే బతుకమ్మ సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది. తొమ్మిది రోజుల పాటు నిర్వహించే ఈ పండుగను తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర పండుగగా జరుపుకుంటారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా శనివారం బతుకమ్మ పండుగ వేడుకలు ఆనందోత్సాహాలతో మహిళలు జరుపుకున్నారు. 2లో...

## నిలిచిన 'గృహాలక్ష్మి'

- పథకం కొనసాగేనా...?
- జిల్లాలో 23వేల మంది దరఖాస్తులు




నల్లగొండ టౌన్ ప్రభాత వార్త : సొంత స్థలం ఉండి, ఇళ్లు లేని నిరుపేదల కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'గృహలక్ష్మి' పథకం ప్రారంభానికి ముందే నిలిచిపోయింది. లబ్ధిదారుల ఎంపిక పూర్తయి, నగదు పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్న తరుణంలో అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో పథకానికి బ్రేక్ పడింది. పథకంలో భాగంగా లబ్ధిదారులకు రూ.3 లక్షల ఆర్థిక సహాయం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. దరఖాస్తుల ఆధారంగా క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి అర్హుల తుది జాబితాను తయారు చేసిన అధికారులు ప్రభుత్వానికి అందజేశారు. 2లో...

## ఈవిఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎన్నికల అధికారి



16

## 108లో మహిళ ప్రసవం

పురుడు పోసిన సిబ్బంది.. తల్లి బిడ్డలు క్షేమం



9లో...

# బతుకమ్మ వేడుకలు షురూ

మొదటి పేజీ తరువాయి



రంగురంగుల పూలతో నిలువెత్తు బతుకమ్మలను పేర్చి ప్రధాన కూడళ్లలో ఒక చోట పెట్టి చప్పట్లు కొడుతూ పాటలు పాడుతూ వేడుకలను జరుపుకున్నారు. ఈ వేడుకలు అంబరాన్నంటాయి. దసరా సెలవులు ప్రకటించడంతో బాలికలు కూడా పెద్ద ఎత్తున వేడుకల్లో పాల్గొన్నారు. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రిభువనగిరి జిల్లాల్లోని గ్రామాలు, పట్టణాలు బతుకమ్మ సంబురాలతో నిండిపోయాయి. ప్రధాన వీధుల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఆలయాలు మహిళలతో కిక్కిరిసి పోయాయి. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. తంగెడు, గులాబి, చామంతి, మల్లె, మందార, బంతి తదితర పూలతో బతుకమ్మలను పేర్చారు. ఈ సంవత్సరం ఆశించిన వర్షాలు కురవకపోవడంతో పూలు కూడా పెద్దగా పూయలేదు. దీంతో మహిళలు పూల కోసం ఇబ్బందులు పడాల్సినపరిస్థితి నెలకొంది. కిలో బంతిపూలు రూ.100 ధర పలుకుతుంది. అయినప్పటికీ బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో మహిళలు పూలను కొనుగోలు చేసుకొని బతుకమ్మలను పేర్చారు. తంగెడుపువ్వు కూడా సరిగా దొరక్కపోవడంతో ఉన్న పూలతోనే సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. అయినప్పటికీ తెలంగాణ సాంప్రదాయం సాంస్కృుతి ఉట్టిపడే విధంగా బతుకమ్మలను పేర్చి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు ప్రకృతి సౌందర్యాన్ని అద్భుతమైన రంగురంగుల పూలతో కీర్తిస్తూ బతుకమ్మ పండుగను జరుపుకున్నారు. బతుకమ్మపండుగ సాంప్రదాయం ఏ విధంగా మొదలైందో చెప్పుకునేందుకు పలు కథలు ప్రచారంలో ఉన్నాయి. నవాబులు, భూస్వాములు పెత్తందార్లతో నలిగి పోతున్న తెలంగాణ గ్రామీణ సమాజంలో మహిళలు బతుకులు దుర్భరంగా ఉండేవి. నవాబులు, భూస్వాములు. పెత్తందార్ల అకృత్యాలకు నలిగిపోయిన వారు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్న వారిని తలుచుకుంటూ తోటి మహిళలు బాధపడ్డారు. వారికి ప్రతీకగా పూలను పేర్చి బతుక వమ్మ, బతుకమ్మ అంటూ దీవిస్తూ పాటలు పాడేవారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో...పాట వెనుక ఉన్న మర్మం ఇదేనని మహిళలు అంటున్నారు. తెలంగాణ ఉద్యమంలో కూడా బతుకమ్మ పాత్ర ఎంతో ప్రాముఖ్యతను సంతరించకుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత బతుకమ్మ సంబురాలు ఖండంతారాలకు చేరాయి. తొమ్మిది రోజుల పాటు నిర్వహించే ఈ వేడుకలు మొదటి రోజు ఎంగిలిపువ్వుతో ప్రారంభమవుతాయి. రెండవ రోజు అటుకుల బతుకమ్మ, మూడవ రోజు ముద్దపప్పు బతుకమ్మ, నాల్గవ రోజు నానె బియ్యం బతుకమ్మ, ఐదవ రోజు అట్ల బతుకమ్మ, ఆరవ రోజుల అలిగిన బతుకమ్మ, ఏడవ రోజు ఏపకాయ బతుకమ్మ, ఎనిమిదవ రోజు వెన్నెముద్దల బతుకమ్మ, తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మ వేడుకలు జరుపుకుంటారు. ప్రతి రోజుఅమ్మవారికి నైవేద్యం సమర్పిస్తారు. బతుకమ్మలను ఒక చోట పెట్టి చప్పట్లు కొడుతూ పాటలు పాడుతూ వేడుకలు పూర్తవ్వగానే బతుకమ్మలను చెరువుల్లో నిమజ్జనం చేస్తారు. ఏ రోజు పూలను ఆ రోజు తీసుకొచ్చి బతుకమ్మలను పేర్చి తొమ్మిది రోజులు ఆనందోత్సహాలతో వేడుకలను జరుపుకుంటారు. కాగా సూర్యాపేటలో రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి నివాసంలో బతుకమ్మ సంబురాలు జరిగాయి. మహిళలతో కలిసి మంత్రి బతుకమ్మలను పేర్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ప్రకృతిని ఆరాధించే ఏకైక జాతి తెలంగాణ అన్నారు. తెలంగాన సాంస్కృుతిని విశ్వవ్యాప్తం చేసింది బతుకమ్మ పండుగ అన్నారు. మద్యలో నిరాధారణకు గురైన బతుకమ్మ పండుగను ఇంటింటికి చేర్చిన ఘనత తెలంగాణ ఉద్యమానిదేనన్నారు. ఆడపిల్లలను బతుక అమ్మ అని మనసారా ఆశీర్వదించే పండుగ అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రజలను ఏకం చేయడంలో బతుకమ్మ పండుగ ప్రముఖ పాత్ర వహించిందన్నారు. రాష్ట్రంలో అత్యంత వైభవంగా నిర్వహించే బతుకమ్మ వేడుకలు సూర్యాపేట కూడా ప్రాముఖ్యతను సంతరించకుందన్నారు. పూల పండుగగా పేర్కొన్నారు. మానవులు ప్రకృతితో మమేకమయ్యే అత్యంత అద్భుతమైన పండుగగా బతుకమ్మ అన్నారు. మహిళలందరికీ మంత్రి జగదీష్‌రెడ్డి బతుకమ్మశుభాకాంక్షలు తెలిపారు. బతుకమ్మ ఆడడం పూర్తవ్వగానే మహిళలంతా బతుకమ్మలను చెర్వుల్లో నిమజ్జనం చేశారు.













# నిలిచిన 'గృహలక్ష్మి'

మొదటి పేజీ తరువాయి

నగదు బ్యాంకులో జమ కాగానే ఇంటి నిర్మాణం ప్రారంభించడం ద్వారా తమ కలను సాకారం చేసుకోవాలన్న దరఖాస్తుదారుల పరిస్థితి ప్రస్తుతం ఆగమ్యగోచరంగా తయారైంది.

**పథకం కొనసాగేనా...?**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'గృహలక్ష్మి' పథకం ఎలక్షన్ కమిషన్ నియమ నిబంధనల కారణంగా తాత్కాలికంగా నిలిచిపోయింది. బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన పథకం అయినందున ఎన్నికల్లో ఆ పార్టీ తిరిగి విజయం సాధిస్తేనే పథకం మనుగడ సాగించే అవకాశాలున్నాయి. ఇతర పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తే పథకం పరిస్థితి ఏమిటని లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలపై ఆరు నెలలుగా చర్చ జరుగుతోంది. అయినప్పటికీ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు అధికార పార్టీ ఆగమేఘాల మీద పథకానికి రూపకల్పన చేయడం విమర్శలకు దారితీస్తోంది.

**జిల్లాలో 23వేల మంది దరఖాస్తులు...**

గృహలక్ష్మి పథకం కోసం ఆగస్టు 7 నుంచి 10 తేదీ వరకు ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానించింది. కేవలం నాలుగు రోజులే గడువు ఉన్నప్పటికీ ప్రజలు పెద్ద ఎత్తున దరఖాస్తు చేసుకున్నారు. గడువు ముగిసే సమయా నికి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా మొత్తం 23 వేల మంది పథకం కోసం దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు ప్రక్రియ ముగియడంతో అధికారులు అదే నెల 20 వరకు స్థలాలు, దస్తావేజులను పరిశీలించారు. సరైన ధ్రువీకరణ పత్రాలు జతచేయని దరఖాస్తులతోపాటు అప్పటికే ప్రభుత్వపరంగా ఇల్లు మంజూరైన వారు, తెల్లరేషన్ కార్డు లేని వారిని పథకానికి అనర్హులుగా పేర్కొంటూ కొన్ని దరఖాస్తులను తొలగించారు. వచ్చిన దరఖాస్తుల్లో అనర్హులు పోను, అన్ని ఆధారాలున్న కొంత మందిని అర్హులుగా తేల్చారు. వారికి తొలి దఫాగా లబ్ధి చేకూర్చేందుకు కూడా జాబితా సిద్ధం చేశారు.

**నగదు జమచేసే సమయంలో....**

గృహలక్ష్మి లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమచేసే సమయానికి అడ్డంకులు ఏర్పడటంతో ఆశావహులు ఉసూరుమంటున్నారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తయి, దాదాపు నెలరోజుల వ్యవధి ఉన్నా కేవలం ప్రభుత్వం తాత్సారం కారణంగానే పథకం ప్రజలకు ఉపయోగపడకుండా పోయిందనే అపవా దులు ఉన్నాయి. పథకంలో భాగంగా ప్రభుత్వం ప్రకటించిన రూ. 3 లక్షలను ఇంటి నిర్మాణ దశలను బట్టి నగదును విడుతల వారీగా నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమ చేయాలని భావించారు. తీరా లబ్ధిపొందే సమయానికి అర్థాంతరంగా నిలిచిపోవడంతో నిరాశ నిస్ప్రహలకు లోనవుతున్నారు.

# రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

## మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం



చిట్యాలరూరల్, అక్టోబర్ 14, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఆరు గ్యారెంటీ హామీలపై ప్రజల్లో కలిగిందని కార్యకర్తలంతా సమిష్టిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, ఉద్దీపన చైర్మన్ వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పార్టీ ప్రకటించిన హామీలను కార్యకర్తలు గడపగడపకు తీసుకెళ్లాలన్నారు. పార్టీలో కొత్త, పాత తేడా లేకుండా ప్రతి కార్యకర్తను కంటికిరెప్పలా కాపాడుకుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ డీసీసీ మాజీ ఉపాధ్యక్షుడు కందిమళ్ల శిశుపాల్‌రెడ్డి, మండలాధ్యక్షుడు గుడిపాటి లక్ష్మినర్సింహ,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు అంతటి వెంకటేష్‌గౌడ్, బొంగోనిచెర్వు సర్పంచి సామిడి మోహన్‌రెడ్డి, సింగిల్విండో వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు సుర్కంటి సత్తిరెడ్డి, కొంపల్లి వెంకట్ రెడ్డి, చీమల వీరేశం,ఏనుగు రఘుమారెడ్డి,అంతటి పారిజాతనర్సింహగౌడ్, చీమల శ్రీనివాస్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వెలిమినేడు సర్పంచి...మండలంలోని వెలిమినేడు గ్రామ సర్పంచి దేశబోయిన మల్లమ్మపాపయ్య శనివారం ఆ గ్రామంలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో వార్డు సభ్యుడు ఏనుగు పద్మారెడ్డి నాయకులు అంతటి రాజు, కాటం సత్తయ్య, పీఏసీఎస్ డైరెక్టర్లు, పలువురు నాయకులు, కార్యకర్తలతో కలసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి వేముల వీరేశం కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు అనుసరిస్తున్న విధానాలతో ఆపార్టీ నాయకులు విసిగిపోయారన్నారు.

# శరన్నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

బీబీనగర్, అక్టోబర్ 14 ప్రభాతవార్త

దసరా ఉత్సవాల్లో భాగంగా ప్రతి ఏటా దుర్గ మాత శరన్నవరాత్రి ఉత్సవాలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తారు. మండల కేంద్రంతో పాటు కొండమడుగు, రాయరావుపేట, నెమురగొమ్ముల, వెంకిర్యాల, రాఘవా పురం, గూడూరు, అన్నంపట్ల తదితర గ్రామాల్లో ఉత్సవాలను ఆయా యువజన సంఘాలు భక్తులు ఈ ఏడాది కూడా ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇప్పటికే అమ్మవారి ఇవగ్రహాలను గ్రామాల్లో ఏర్పాటు చేసిన మండపాలకు తరలించారు. తొమ్మిది రోజుల పాటు అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులచే కొనియాడేదురు. 15వ తేదీ ఆదివారం అమ్మవారిని ప్రతిష్టా మహోత్సవాలను నిర్వహించనున్నారు. తొలి రోజు బాల త్రిపురసుందరీదేవిగా భక్తులకు దర్శనమివ్వనున్నారు. 16వ తేదీ సోమవారం శ్రీ గాయత్రిదేవిగా, 17వ తేదీన అన్నపూర్ణాదేవిగా, 18వ తేదీన శ్రీ మహాలక్ష్మీ దేవిగా, 19వ తేదీన మహా చండీదేవిగా, 20న సరస్వతి దేవీగా, 21న శ్రీ లలితాదేవిగా, 22న దుర్గాదేవిగా, 23న మహిషా సురమర్ధిని దేవీగా దర్శనమివ్వనున్నారు. ఈ నెల 24న నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించనున్నారు. శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా



భక్తులు అన్నదాన కార్యక్రమాలు సామూహిక కుంకుమార్చనలు, సామూహిక అక్షరాభ్యాసాలతో పాటు బతుకమ్మ సంబూరాలను నిర్వహించనున్నారు. ఈ ఏడాది వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అయా ఉత్సవ కమిటీలు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టి పూర్తి చేశారు.

## మొక్కలను బతికించు ఓటు హక్కును వినియోగించు - ఎంపిడివో వనజ

గరిడేపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త



మొక్కలకు నీరు పోసం బతికించుకుందాం, ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకుందాం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన గరిడేపల్లిలో శనివారం ర్యాలి నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిడివో వనజ మాట్లాడుతు ప్రతి పౌరుడు మొక్కలకు నీరు పోసి బతికించుకుని విధిగా ఓటు హక్కును వినియోగించు కోవాలని కోరారు. అనంతరం మండలం లోని అన్ని శాఖల అధికారులు, ఉద్యోగ సిబ్బంది ర్యాలిలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సంతోష్ తహసిల్దార్ కవిత రెడ్డి, ఎంపివో మౌలనా, ఏపివో సురేష్, ఎస్ఐ వెంకటరెడ్డి, బీట్ ఆఫీసర్ క్రాంతి,ఏపిఎం శ్రీను, ఫీల్డ్అసిస్టెంట్లు, అంగన్‌వాడీ టీటర్లు, సంఘంబంధం వివోఏలతో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొవ్వొత్తుల ప్రదర్శన

నడిగూడెం, అక్టోబర్ 14 ప్రభాతవార్త

పోటీ పరీక్షలను నిర్వహించడంలో ప్రభుత్వం విఫలమైందని గ్రూప్-2 పరీక్ష రద్దు చేయడంతో విద్యార్థిని ప్రవల్లిక ఆత్మహత్యకు పాల్పడిందని ప్రభుత్వమే బాధ్యత వహించాలని నడిగూడెంలో నిరుద్యోగ జెఎసి నాయకులు శనివారం కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం పోటీ పరీక్షల నిర్వహణలో పూర్తిగా విఫలమవ్వడంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని నిరుద్యోగ జెఎసి నాయకులు ఏపూరి సుధీర్ అన్నారు. లక్షల రూపాయలు వెచ్చించి కోచింగ్‌లు తీసుకోగా ప్రశ్నాపత్రాలు లీకేజి కావడం పరీక్షలు సమర్ధవంతంగా నిర్వహించకపోవడం ప్రభుత్వ వైఫల్యమన్నారు. ప్రవల్లిక ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ఈ కార్య



క్రమంలో నిరుద్యోగులు నాగరాజు, వీరాచారి, సతీష్, వెంకన్న, గోపాల్, ఎల్లయ్య, గోపి, అశోక్, యాకూబ్, అజయ్, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## గరిడేపల్లి మండలంలో బతుకమ్మ సంబురాలు ప్రారంభం

గరిడేపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త



మండలంలో శనివారం ఎంగిలిపువ్వు బతుకమ్మ సంబరాలు ఘనంగా ప్రారంభించారు. మండల కేద్రమైన గరిడేపల్లితో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో బతుకమ్మ సంబురాలను జరుపుకున్నారు. గ్రామాల్లో మహిళలు బతుకమ్మలను తయారు చేసుకుని ఊరేగింపు వచ్చి బతుకమ్మ ఆటపాటలతో అలరించారు. మండలంలోని కుతుబిషాపురం గ్రామంలో గ్రామ సర్పంచ నల్లపాటి వీరమ్మభాస్కర్ గ్రామంలో బతుకమ్మను తయారుచేసుకునే ప్రతి మహిళకు బంతిపూలను ఉచితంగా అందచేశారు. బతుకమ్మ పండుగ ప్రారంభం సందర్భంగా గ్రామాల్లో మహిళలు, ఆడపిల్లల హడావడి కనిపించింది. ప్రతి ఇంటిలో ఆడపడుచుల రాకతో కళకళలాడాయి.

## చంద్రబాబు ఆరోగ్యం మెరుగుపడాలని ప్రత్యేక పూజలు

చౌటుప్పల్, అక్టోబర్ 14 ప్రభాతవార్త



ఒటిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ఆరోగ్యం మెరుగు పడాలని ఆకాంక్షిస్తూ టిడిపి ఆధ్వర్యంలో మల్కాపురంలోని శ్రీశ్రీశ్రీ ఆంథోల్ మైసమ్మ ఆలయంలో టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ జక్కలి అయిలయ్య యాదవ్ ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి గోవర్ధన్‌రెడ్డి, మారగోని అశోక్, తడక కోటేశ్వర్, ఉపేందర్‌చారి, కొలను వేణుగోపాల్‌రెడ్డి, నెట్టు శ్రీకాంత్, నరేష్, సాయి, సింగిరెడ్డి జంగారెడ్డి, శ్రావణ్, మురళి తదితరులున్నారు.

## బతుకమ్మలోనే తెలంగాణ అస్తిత్వం

చండూరు,14అక్టోబర్,ప్రభాతవార్త:



రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి స్త్రీలు,యువతులు, పిల్లలు సాంప్రదాయ వస్త్రాలు, అలంకరణలతో అంతా బతుకమ్మలను ఒకచోట చేర్చి బతుకమ్మ పాటలు పాడుతూ చప్పట్లతో వలయాకారంగా తిరుగుతూ ఆనందంగా నిర్వహిస్తారు. బొడ్డెమ్మతో ఎంగిలి పువ్వు బతుకమ్మగా మొదలై చివరగా తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది.బతుకమ్మ పాటలలో భక్తి,చరిత్ర, ప్రేమ,స్నేహం, కష్టసుఖాల మేళవింపుతో పాటలు సాగుతాయి. సాంప్రదాయానికి ప్రతీకగా ఈ బతుకమ్మపండుగను శతాబ్దాలుగా జరుపుకుంటున్నారు. శనివారం ఎంగిలిపువ్వు బతుకమ్మ సంబరాలలో భాగంగా చండూరులో రైతు సేవాసహకార సంఘం చైర్మన్ కోడి సుష్మ వెంకన్న తోటి మహిళలు,యువతులతో కలిసి రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను ఒక్కదగ్గర చేర్చి ఆడిపాడారు.

# భక్తిశ్రద్ధలతో దేవి నవరాత్రులు ప్రారంభం

కోదాడ రూరల్ ప్రభాతవార్త:



దేవి నవరాత్రుల ఉత్సవాలు ప్రారంభం సందర్భంగా పట్టణంలో నయా నగర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలు కన్నుల పండుగగా నిర్వహిస్తున్నారు. అమ్మవారిని ఊరేగింపుగా కళాకారుల కోలాటాలతో, ఆట పాటలతో మండపం వద్దకు తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి యాదవ్ పాల్గొని రామాలయం వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి శోభాయాత్రను ప్రారంభించారు. అమ్మవారి నవ రాత్రులు ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నయానగర్ ఉత్సవకమిటీ సభ్యులు రామినేని శ్రీనివాసరావు, మదన్మోహన్ రావు, ఈదుల కృష్ణయ్య, బొలిశెట్టి కృష్ణయ్య, మద్రు రవీంద్రరావు, కక్కిరేణి రామయ్య, కక్కిరేణి లచ్చయ్య, కాందిబండ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

నడిగూడెం, అక్టోబర్ 14 ప్రభాతవార్త



స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం బిఆర్ఎస్ నాయకులు వనపర్తి లక్ష్మీనారాయణ, శీలం గోపి ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు స్నేహ బావాన్ని, ఐకమత్యాన్ని పెంపొందిస్తాయన్నారు. గ్రామాల్లో క్రీడాకారులు క్రీడానైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. ప్రభుత్వం క్రీడలకు తగిన ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. క్రీడల్లో రాణించి జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం నాగలక్ష్మిమల్లేష్ యాదవ్, జడ్‌పిటిసి బాణాల కవితనాగరాజు, మానవహక్కుల పరిరక్షణ రాష్ట్ర అధ్యక్షుడు పందిటి క్రాంతికుమార్, నాయకులు కృష్ణయ్య, శివ, కాసాని వెంకన్న, విజయరామారావు, సుదీర్, శ్రీకాంత్, వంశీ, అమృత్, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

## అనాధాశ్రమంలో,వృద్ధాశ్రమంలో అన్నదానం

నార్కట్‌పల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని అక్షరకిరణం మానసిక వికలాంగుల ఆశ్రమం, అక్షర వృద్ధాశ్రమంలో మహాలయ అమావాస్య సందర్భంగా పట్టణ కేంద్రానికి చెందిన పసునూరి పాండురంగయ్య మరియు వారి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఏ దిక్కూ లేకుండా ఆశ్రమాలలో జీవనం గడుపుతున్న అనాధలకు ముఖ్యమైన రోజులలో ఈ విధంగా అన్నదానం చేయడం అందరికీ ఆదర్శం అని ఆయా ఆశ్రమాల నిర్వాహకులు అన్నారు.



# సిరిపురం రైతుకు రాష్ట్రస్థాయి పురస్కారం

నడిగూడెం, అక్టోబర్ 14 (ప్రభాతవార్త



సమీకృత వ్యవసాయంలో సత్ఫలితాలు సాధించిన మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన అభ్యుదయ రైతు వాటికళ్ల శేషుకుమార్ రాష్ట్రస్థాయి రైతు పురస్కారానికి ఎంపికయ్యారు. ఎన్టీఆర్ జిల్లా గన్నవరంలో రైతు నేస్తం పౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చేతులమీదుగా తెలుగు రాష్ట్రాల స్థాయిలో ఉత్తమ అభ్యుదయ రైతు పురస్కారాన్ని అందుకున్నారు. రసాయనిక ఎరువులను వాడకుండా సేంద్రియ ఎరువులతోనే సమీకృత వ్యవసాయంలో 40 రకాల మొక్కలను పండించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. రైతు శ్రమను గుర్తించి పురస్కారానికి ఎంపిక చేసి అందచేశారు. ఈ కార్యక్రమంలో రైతు నేస్తం పౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వర్‌రావు, మాజీ మంత్రి కామినేని శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి దేవి నవరాత్రి ఉత్సవాలు

మునగాల, అక్టోబర్ 14, (ప్రభాతవార్త:



మండల కేంద్రంలో కనకదుర్గ దేవాలయంలో ఆదివారం నుండి దేవి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమవుతున్నట్లు దేవాలయ అర్చకులు కందాల ప్రశాంతాచార్యులు శనివారం తెలిపారు. దసరా ఉత్సవాల్లో భాగంగా దేవాలయంలో తొమ్మిది రోజుల పాటు నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా అమ్మవారిని దాతలు సహకారంతో రోజుకు ఒక అలంకరణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 15న బాల త్రిపుర సుందరి అలంకరణతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయి అని తెలిపారు. 20వ తేదీన కనకదుర్గ పండగ ఉంటుందని తెలిపారు. 23 సాయంత్రం దేవాలయ ప్రాంగణంలో శమీ పూజ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# క్రికెట్ పోటీలను ప్రారంభించిన సర్పంచ్

మునగాల, అక్టోబర్ 14, (ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో దసరా పండుగను పురస్కరించుకొని ఎంవైసీసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డివిజన్ స్థాయి క్రికెట్ పోటీలను శనివారం స్థానిక సర్పంచ్ చింతకాయల ఉపేందర్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యతనిపిస్తుందని తెలిపారు. ఆయన స్వయంగా క్రీడనాడి వారిని ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో చింతకాలయ నాగరాజు, ఎంవైసీసీ టీమ్ సభ్యులు ఎస్‌కే జానిబాబా, ఈ. జానుసుందర్, ఎం. శ్రీను, ఎంఆర్పీఎస్ జిల్లా జాను, ఎండీ యాకూబ్, ఎం. సుదాకర్, జె. తిరుపయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వరూప సభను విజయవంతం చేయాలి

కోదాడ రూరల్ ప్రభాతవార్త:



నవంబర్ 7వ తేదీన రాష్ట్ర రాజధాని హైదరాబాదులో జరిగే మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్ ఏపూరి రాజు మాదిగ, మాదిగ ఉద్యోగుల సమైక్య జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు మాదిగలు పిలుపు నిచ్చారు. శనివారం పట్టణంలో నిహుజూర్నగర్ రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహం వద్ద విశ్వరూప మహాసభకు సంధించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు రానున్న శీతాకాల పార్లమెంటు సమావేశాల్లోనే చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ చేపట్టిన పాదయాత్ర నవంబర్ 7న హైదరాబాద్ చేరుకుంటుందని అనంతరం జరిగే మహాసభకు మాదిగలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి, రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ, ఎంఈ ఎఫ్ రాష్ట్ర నాయకులు ఏపూరి పర్వతాలు మాదిగ, ఎం ఈ ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అరిబేణుల లెనిన్, ఎమార్పీ ఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి సత్యరాజు, ఎం లు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులో ప్రయాణించండి, బహుమతులు గెలుచుకోండి

కోదాడ రూరల్ ప్రభాతవార్త:

దసరా, బతుకమ్మ పండుగ పురస్కరించుకొని ప్రయాణికులకు లక్కీ డ్రా ద్వారా బహుమతులు ఇవ్వనున్నట్లు కోదాడ డిపో మేనేజర్ డి. శ్రీహర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 21 నుండి 23 వరకు, 28 నుండి 30వ తేదీ వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన వారందరూ పేరు, సెల్ నెంబరు వివరాలను రాసి కోదాడ బస్టాండ్‌లో లక్కీ డ్రా బాక్స్ నందు వేయాలని సూచించారు. రీజియన్ పరిధిలో స్త్రీ పురుషులకు 5గురు చొప్పున మొత్తం 10మందిని దసరా రోజు ఎంపిక ఆర్టీసీ ఎండి సజ్జనార్ చేతుల మీదుగా ఒక్కొక్కరికి రూ.9900 నగదు బహుమతి అందజేయనున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా కోదాడ పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు దసరాకు అదనపు బస్సులు కేటాయించినట్లు తెలిపారు.

# జిల్లా సరిహద్దుల్లో ముమ్మర తనిఖీలు

అనంతగిరి ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో జిల్లా సరిహద్దు కేంద్రాలలో ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్న దానిలో భాగంగా మండల పరిధిలోని శాంతినగర్‌లో ఏర్పాటు చేసిన సరిహద్దు కేంద్రం వద్ద ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నారు. యస్‌యస్‌టీమ్ ఆనంద ఆధ్వర్యంలో చెక్‌పోస్ట్ దగ్గర ప్రతి వాహనాన్ని తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ...ఎన్నికల విధుల నిర్వహణలో భాగంగా టీం సభ్యుల సహకారంతో ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. టీం సభ్యులు, సత్యనారాయణ, రవి నాయక్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా మద్యం నిలువలు

## ...కేసు నమోదు చేసిన పోలీసులు

చందూరు,14అక్టోబర్,(ప్రభాతవార్త:

చందూరు మండలంలో అక్రమంగా ఎన్నికల నియమావళికి విరుద్ధంగా నిర్వహిస్తున్న మద్యం విక్రయాలను చందూరు పోలీసులు శనివారం పట్టుకుని ,విక్రయదారులపై కేసునమోదు చేశారు. చందూరు గ్రామంలోని వరుణ్‌తేజ్ కూల్‌డ్రింక్‌షాప్‌లో అన్నెపర్తి పద్మ ఎలక్షన్ కోడ్‌ను ఉల్లంఘించి అక్రమంగా బెల్టుషాపు నడుపుతుండగా శనివారం చందూరు పోలీసులు 5.19లీటర్ల మద్యం పట్టుకున్నారు. అదేవిదంగా కోటాయిగూడెం గ్రామంలో సింగిరికొండ సుజాత బెల్టుషాపు నిర్వహిస్తుండగా 8.16లీటర్ల మద్యం బాటిల్స్‌ను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు చందూరు ఎస్ఐ తెలిపారు.




# మొక్కలను సంరక్షించాలి

నడిగూడెం, అక్టోబర్ 14 (ప్రభాతవార్త



కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని సిరిపురం గ్రామంలో నీరు పోసి మొక్కలను బతికించండి...ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ నెల 20 వరకు ఈ కార్యక్రమం జరగనుంది. ఈ మేరకు గ్రామంలో గ్రామపంచాయతీ సిబ్బంది, ఆశవర్కర్లు, అంగన్‌వాడి టీచర్లు ర్యాలీ చేపట్టారు. నాటిన మొక్కలను సంరక్షించాలంటూ నినాదాలు చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైందున కాపాడుకోవాలన్నారు. అవగాహన కల్పించారు. సమర్థవంతమైన వ్యక్తులను ఎన్నుకుంటే ప్రజాస్వామ్యం విజయవంతమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సతీష్‌కుమార్, అంగన్‌వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

నడిగూడెం, అక్టోబర్ 14 (ప్రభాతవార్త



మండలంలో బతుకమ్మ పండుగ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. మహిళలు రంగు రంగుల పూలతో నిలువెత్తు బతుకమ్మలను పేర్చి గ్రామప్రధాన కూడళ్లలో పెట్టి చప్పట్లు కొడుతూ పాటలు పాడుతూవేడుకలను ఆనందోత్సాహాలతో జరుపు కున్నారు. మండలంలోని సిరిపురం, వల్లాపురం, రత్నవరం, ఎక్లాస్ ఖాన్‌పేట, తెల్లబెల్లి, బృందావనపురం, వేణుగోపాలపురం, రామాపురం తదితర గ్రామాల్లో మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ఎంగిలిపువ్వు తో వేడుకలు ప్రారంభమై సద్దుల బతుకమ్మతో ముగియనున్నాయి. గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేపట్టారు. మహిళలు పాడిన పాటలు ఆకట్టుకున్నాయి. అనంతరం బతుకమ్మలను చెరువుల్లో నిమజ్జనం చేశారు.

# చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలి

నడిగూడెం, అక్టోబర్ 14 (ప్రభాతవార్త

చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని సూర్యాపేట జిల్లా బిసి సంక్షేమ సంఘం కన్వీనర్ దూళిపాళ్ల ధనుంజయనాయుడు కోరారు. శనివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ రిజర్వేషన్లు కల్పించాలని దశాబ్దాల తరబడి పోరు సాగిస్తున్నప్పటికీ పాలకులు పెడచెవిన పెడుతున్నారన్నారు. బిసి మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలన్నారు. జనగణన, కులగణన చేపట్టి బీసీల సామాజిక, ఆర్థిక, రాజకీయ స్థితిగతులను పరిశీలన చేయాలన్నారు. బీసీల సంక్షేమానికి పాలకులు చేపట్టాల్సిన అంశాలు పార్లమెంట్‌లో చర్చించాలన్నారు. ప్రతి సార్వత్రిక ఎన్నికల్లో రాజకీయ పక్షాలు బీసీలను మోసం చేస్తున్నాయన్నారు. బీసీ అభ్యర్థిని ముఖ్యమంత్రిగా చేయాలన్నారు. శాసనసభ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు 56 శాతం సీట్లు కేటాయించాలని కోరారు. ఈ నెల 15న హైదరాబాద్‌లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర సర్వసభ్య సమావేశం జరగనున్నందున బీసీలంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు వెంకటరమణ, వీరయ్య, రాజ్యం, నాగమణి, రామకృష్ణ, నాగేశ్వర్‌రావు, నాగరాజు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కెసిఆర్‌కు ముస్లిం మైనారిటీలంటే ఎనలేని ప్రేమ

- ముస్లింల సంక్షేమం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టింది
- నియోజక వర్గంలోని ముస్లిందరూ ఏకమై ఒక్కసారి అవకాశం ఇస్తే సమస్యలన్ని పరిష్కరిస్తా
- బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడల లక్ష్మీనర్సింహ రావు

వేములవాడ, ప్రభాతవార్త.

సిఎం కెసిఆర్‌కు ముస్లిం మైనారిటీలు అంటే ఎనలేని ప్రేమని, వారి సంక్షేమం కోసం ఇప్పటికే ఎనో ్న పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహ రావు అన్నారు. శనివారం వేములవాడ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ముస్లిం మైనారిటీ సోదరుల ఆత్మీయ సమ్మేళన కార్య క్రమంలో ముఖ్య అతిథిగా చల్మెడ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని, ముఖ్యంగా అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కెసిఆర్ పాలన కొనసాగుతుందని, అందుకే సిఎం కెసిఆర్‌ను మూడవసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. వేములవాడ పట్టణంలో షాదీ ముబారక్ పథకంతో సుమారు 350 మంది ఆడబిడ్డలకు లబ్ధి చేకూరిందని, 45 మందికి మైనారిటీ బంధు రావాల్సి ఉన్న ఎన్నికల నేపథ్యంలో రాలేకపోయిందని, అది తప్పకుండా



వస్తుందని అన్నారు. వేములవాడ పట్టణ ముస్లిం ప్రధాన సమస్యలైన షాదీఖానా నిర్మాణం, గురుకుల పాఠశాల అభివృద్ధి తప్పకుండా చేసి చూపిస్తానని, నియోజక వర్గంలో ఉన్న ముస్లిందరూ ఏకమై కారు గుర్తుపై ఓటేసి తనను గెలిపిస్తే ముస్లిం మైనారిటీల సమస్యలన్ని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ముస్లిం కమిటీ పట్టణ అధ్యక్షుడు అక్రంతోపాటు మరికొంత మంది యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరగా, వారికి చల్మెడ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ముస్లిం సోదరులు అందరూ కలిసి చల్మెడను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సెలర్లు యాచమనేని శ్రీనివాస రావు, నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి రామచంద్రం, మారం కుమార్, ఇప్పపూల అజయ్, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, రాఘవ రెడ్డి, గజానంద రావు, పీర్ మహమ్మద్, రామ తీర్థపు రాజు, సలీం, బాబున్, కట్కూరి శ్రీనివాస్, కుమ్మరి శ్రీనివాస్, గుడూరి మధు, కందుల క్రాంతి, ముస్లిం కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అక్రం, మసీద్ అధ్యక్షులు మహమ్మద్ బషీర్, అబ్దుల్ రజాక్, మహమ్మద్ ఖరీం, మహమ్మద్ మున్నా, మైనారిటీ నాయకులు అంజద్ పాషా, ఇఫ్టేఖార్ హుస్సేన్, గౌస్ బాబా, మహమ్మద్ రఫీ, మహమ్మద్ సలీం, షేక్ అహ్మద్, షరీఫ్, సయ్యద్ అతిఖ్, ముస్లిం సోదరులున్నారు.

# రేవంత్ రెడ్డి తన హోదాను మరిచి పోయి మాట్లాడటం దారుణం

- అహంకార భావంతో బలహీన వర్గానికి చెందిన వ్యక్తిని నిందించడం సరైంది కాదు
- రేవంత్ వ్యాఖ్యలు రాజకీయ వ్యవస్థకే మాయని మచ్చ
- బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ



వేములవాడ, ప్రభాతవార్త.

టిపిసిసి అధ్యక్షుడి హోదాలో కొనసాగుతున్న రేవంత్ రెడ్డి తన హోదాను మరిచిపోయి టిపిసిసి మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పొన్నాల లక్ష్మయ్యపై చేసిన వ్యాఖ్యలు దారుణమని, ఆయన వ్యాఖ్యలు రాజకీయ వ్యవస్థకే మాయని మచ్చల ఉన్నాయని వేములవాడ నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహ రావు అన్నారు. పొన్నాల లక్ష్మయ్యపై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ శనివారం వేములవాడ పట్టణంలోని ఆయన నివాసంలో ప్రత్యేక మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ డబ్బులు సంపాదించాలనే ఏకైక లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చిన రేవంత్, బలహీన వర్గానికి చెందిన సీనియర్ నాయకుడు, రాజకీయ మేధావి, విద్యా వేత్త అయిన పొన్నాలను ఉద్దేశించి మాట్లాడిన మాటలు ఆయన అహంకార పూరిత ధోరణికి నిదర్శనమని, జాతీయ పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ తన స్థాయిని మరిచి, పెద్ద మనిషిపై అందులోనూ మాజీ టిపిసిసి అధ్యక్షుడిగా సేవ చేసిన వ్యక్తిపై ఆరోపణలు చేయడం సరైంది కాదని మండిపడ్డారు. అసలు టిపిసిసి అధ్యక్ష పదవీకి రేవంత్ అర్హుడే కాదని, అధ్యక్ష కుర్చీలో కూర్చునే అర్హత రేవంత్‌కు లేదని ఎద్దేవ చేశారు. రేవంత్ వ్యాఖ్యలను బిఆర్ఎస్ పార్టీ పక్షాన ఎమ్మెల్యే అభ్యర్థిగా తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. ఈ సమావేశంలో కౌన్సెలర్లు యాచమనేని శ్రీనివాస రావు, ఇప్పపూల అజయ్, సిరిగిరి చందు, నాయకులు రాఘవ రెడ్డి, ఆనందం, వెంకటేశ్వర రావు, కట్కూరి శ్రీనివాస్, సలీం, రాజేశం, మైలారం రాము తదితరులున్నారు.

## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

వేములవాడ, ప్రభాతవార్త.



పొన్నాల లక్ష్మయ్యపై పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శనివారం వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌదరిలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు నాయకులు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి వెంటనే పొన్నాల లక్ష్మయ్యకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయంలో వివిధ హోదాల్లో పని చేసిన పొన్నాలపై రేవంత్ వ్యాఖ్యలు బాధకరమన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు నాయకులు అజయ్, రామతీర్థపు రాజు తదితరులున్నారు.

## వేములవాడ పట్టణంలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ పట్టణంలో ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఉదయం నుంచే మార్కెట్‌లో మహిళలు తంగేడు పువ్వు, గునుకపువ్వు తీసుకొని తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. సాయంత్రం సంప్రదాయ దుస్తుల్లో పట్టణంలోని ప్రధాన కూడళ్లలో బతుకమ్మలతో ర్యాలీగా చేరుకున్న ఆడ బిడ్డలు ఒక చోటు చేరి కోలాటాలు, బతుకమ్మ పాటలతో అలరించారు. రాత్రి వరకు ఆటలు ఆడి బతుకమ్మలను నిమజ్జనం చేశారు. అనంతరం ముత్తయిదువులు వాయినాలు ఇచ్చి పుచ్చుకొని తిరిగి ఇండ్లకు చేరుకున్నారు. బతుకమ్మ వేడుకలను పురస్కరించుకొని మున్సిపల్ పాలక వర్గం ఘనంగా ఏర్పాట్లు చేశాయి.



## బిఆర్ఎస్‌లోకి పెరుగుతున్న చేరికలు

వేములవాడ, ప్రభాతవార్త.



మరోసారి అధికారమే లక్ష్యంగా సిఎం కెసిఆర్‌ను మూడవసారి ముఖ్యమంత్రిని చేయడమే ధ్యేయంగా దూసుకు వస్తున్న అధికార బిఆర్ఎస్ పార్టీలోకి రోజు రోజుకు చేరికలు పెరుగుతున్నాయి. ఇప్పటికే నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నర్సింహ రావు సమక్షంలో వేలాది మంది యువకులు, మహిళలు పార్టీలో చేరగా, తాజాగా శనివారం రోజున కథలాపూర్ మండలం భూషణ్‌రావు పేట గ్రామానికి చెందిన 50 మంది యువకులు, రుద్రంగి మండలానికి చెందిన 20 మంది, కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామానికి చెందిన 20 మంది యువకులు బిజెపి నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. చందుర్తి మండలం ఎన్గల్ గ్రామానికి చెందిన 20 మంది యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి లక్ష్మీనర్సింహ రావు కండువాలు కప్పి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తు గెలుపే లక్ష్యంగా పార్టీలో నూతనంగా చేరిన యువకులు పని చేయాలని పిలుపునిచ్చారు.

## మల్కపేట రిజర్వాయర్‌కు కర్రోల్ల నర్సయ్య పేరు పెట్టాలి

- సిపిఐ నాయకుల డిమాండ్

వేములవాడ టౌన్, ప్రభాతవార్త.



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వేములవాడ నియోజక వర్గం కడారి రాములు మల్కపేట రిజర్వాయర్‌కు కర్రోళ్ళ నర్సయ్య పేరు పెట్టాలని, లేకుంటే కెసిఆర్ సిరిసిల్ల పర్యటన అడ్డుకుంటామని సిపిఐ కార్యకర్తలు డిమాండ్ చేశారు. వేములవాడ నియోజక వర్గం ఏమీ అభివృద్ధి జరిగిందని, డబుల్ బెడ్ రూం లేక ఎంతో మంది ఇబ్బంది పడుతున్నారని, బిసి బంధు ఎంత మందికి ఇచ్చారని, దళిత బంధు ఎంత మందికి నిరుపేద కుటుంబాలకు వచ్చాయని కడారి రాములు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ సిపిఐ పట్టణ నాయకులు కోరపు శ్రీను, పెంట గణేష్, కుమ్మరి దుర్గయ్య పాల్గొన్నారు.

## ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. తీరొక్క పూలతో బతుకమ్మను మహిళలు అందంగా పేర్చారు. సాయంత్రం వేళ పట్టణంలోని ప్రధాన కూడళ్ల వద్ద బతుకమ్మలను ఏర్పాటు చేసి, ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ నాయకురాలు మనాలీ రాజ్‌ఠాకూర్ కూడా బతుకమ్మ వేడుకల్లో పాల్గొని, ఆట ఆడుతూ పాటలు పాడుతూ సంబురాలు జరుపుకున్నారు.

# పేదరిక నిర్మూలనే మదర్‌థెరిస్సా సంస్థ లక్ష్యం

**దశాబ్ది వేడుకల్లో ఫౌండర్ డైరెక్టర్ పోలిశెట్టి జూలియన్**

కట్టంగూర్, అక్టోబర్ 14 (ప్రభాతవార్త)

పేదరిక నిర్మూలన తమ సంస్థ లక్ష్యమని మదర్ థెరిస్సా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఫౌండర్ డైరెక్టర్ రెవరెంట్ ఫాదర్ పోలిశెట్టి జూలియన్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఎర్రసాని గూడెం గ్రామ పరిధిలోని జీవనజ్యోతి విత్తనశుద్ధి కర్మాగారంలో జరిగిన దశాబ్ది వేడుకల్లో ఆయన హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పేదరిక నిర్మూలన కొరకు తమ సంస్థ పదేళ్లుగా అనేక కార్యక్రమాలు చేపడుతుందని అందులో భాగంగా ఈ ప్రాంతంలో విత్తన శుద్ధి కర్మాగారం ఏర్పాటు చేసి రైతులకు తక్కువ ధరకే నాణ్యమైన విత్త నాలను అందజేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యం గా గ్రామీణ రైతాంగాన్ని దృష్టిలో పెట్టుకొని వ్యవసాయ రైతులని ఆదుకోవడం కోసం నాణ్యత ప్రమాణతతో కూడిన విత్తనాలను అందు బాటులోకి తేవడం కోసం జీవన జ్యోతి విత్తనశుద్ధి కర్మాగారం పనిచేస్తుందన్నారు. తమ సంస్థ ద్వారా గతంలో కందులు, పెసళ్ళ, వరి విత్త నాలను చేశామని, కానీ ప్రస్తుతం వరి విత్తనాలను



మాత్రమే రైతులకు అందిస్తున్నా మన్నారు. తాము యూనివర్సిటీల నుంచి బీడర్ సీడర్‌ను తీసుకువచ్చి రైతులకు అందజేసి అవగాహన కల్పిస్తామన్నారు. రైతులు పండించిన పంటను తామే కొనుగోలు చేస్తామని, రైతులు పండించిన పంటపై తాము ఎంఎస్‌పిపై రూ.150 లను అదనంగా చెల్లిస్తామన్నారు. నాణ్యమైన విత్తనాలను రైతులకు అందజేయడడమే లక్ష్య మన్నారు. తమ సీడ్‌పై గత పది సంవత్సరాలుగా ఎలాంటి రిమార్కులు రాలేదని ఫాదర్ జూలియన్ వెల్లడించారు. రైతులకు మంచి దిగుబడి రావడమే లక్ష్యంగా జీవనజ్యోతి విత్తనశుద్ధి కర్మాగారం పని చేస్తుందన్నారు. తమ సంస్థ ద్వారా మహిళా సంఘాలు, రైతు సంఘాలు పనిచేస్తు న్నాయన్నారు. కట్టంగూర్, నార్కట్‌పల్లి, చిట్యాల, రామన్నపేట, మోత్కూరు, నకిరేకల్ మండలాలతో పాటు తెలంగాణ లోని ఖమ్మం, మహబూబ్ నగర్‌లలో కూడా తమ సొసైటీల ద్వారా సేవలను అందజేస్తున్నా మన్నారు. మదర్ థెరిస్సా సంస్థల్లో దాదాపు 4వేల 500లకు పైగా మహిళా సంఘాల సభ్యత్వం ఉన్నాయన్నారు. మహిళా సంఘాలు రూ.100ల నుంచి పొదుపు చేసుకుని నేడు ఒక్కొక్క సభ్యురాలు రూ.50వేల పొదుపును సాధించారని,ఇది తమకు ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఎరసాని గూడెం సర్పంచి సిలిగిరెడ్డి వినోదశేఖర్‌రెడ్డి, మదర్ థెరిస్సా గ్రామీణాభివృద్ధి సంస్థ సిఈఓ పి.విక్రమ్‌సాగర్,మెంబర్ ఎం. జోసఫ్, రాజు, కుశలవరెడ్డి, కిషోర్, నాగమణి, మణిత, నిర్మల,కేతేపల్లి మాజీ కోఆప్షన్ సభ్యులు పసల శౌరి,బండి గోపిరెడ్డి,గాదె రాంరెడ్డి, భీమార్జున్‌రెడ్డి, పెద్దఎత్తున రైతులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ కోలాటం వేశారు. నిర్వాహకులు హాజరైన రైతులకు, మహిళలకు భోజనాలను ఏర్పాటు చేశారు.

# కన్నులపండువగా జోనల్‌గేమ్స్

**ఉత్సాహపరుస్తున్న క్రీడాకారులు**

డిండి, అక్టోబర్ 14 (ప్రభాతవార్త)

డిండి మండలకేంద్రంలో గత రెండు రోజులుగా జరుగుతున్న నైన్త్ జోనల్‌గేమ్స్ ఎంతో ఉత్సాహభరితంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా వివిధ విభాగాలలో క్రీడాకారులు తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శిస్తున్నారు. అండర్-19 లాంగ్‌జంప్‌లో డిండికి చెందిన భానుప్రియ ప్రథమస్థానాన్ని పొందగా, నకిరేకల్‌కు చెందిన మహేశ్వరి ద్వితీయస్థానం, డిండికి చెందిన జయంతి తృతీయస్థానాన్ని సంపాదించింది. అదేవిధంగా అండర్ -17 150మీటర్ల పోటీలో డిండికి చెందిన ఎస్.రజిత ప్రథమ స్థానాన్ని సంపాదించగా, కట్టంగూర్‌కు చెందిన పి.రాజ్యలక్ష్మి ద్వితీయస్థానం, డిండికి చెందిన సిఎస్ కవిత తృతీయస్థానంలో విజయం సాధించింది. అదేవిధంగా అండర్-17 క్యారమ్స్‌లో నడిగూడెంనకు చెందిన ఆర్.బబ్లీ ప్రథమ స్థానం సాధించగా, డిండికి చెందిన ఎస్.శ్రీలక్ష్మి ద్వితీయ స్థానం సంపాదించింది. ఈ సందర్భంగా గేమ్స్ నిర్వాహకురాలు, ప్రిన్సిపాల్ పద్మ మాట్లాడుతూ



ఆటలు విద్యార్థులను మానసిక శారీరక బలాన్ని పెంచుతాయన్నారు. క్రీడాపోటీల్లో గెలుపు,ఓటములు సహజమన్నీరు. ఈసందర్భంగా ఈ ఆటల్లో రాణించిన క్రీడా కార్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఆటలో రాణించి రాష్ట్రానికి దేశానికి పేరు తేవాలని విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ఈకార్య క్రమంలో జోనల్ స్పోర్ట్స్ ఓవరాల్ ఇన్చార్జ్ జ్యోతిర్మయిదేవి, ఆర్గనైజింగ్ సెక్రటరీ వైస్ ప్రిన్సిపల్ ఎం.నాగలక్ష్మి, మధు బిందు, పీడీలు పీఈటీలు పాల్గొన్నారు.

# ఘనంగా ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు

చౌటుప్పల్, అక్టోబర్ 14 (ప్రభాతవార్త)



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లింగోజిగూడెంలో శనివారం శ్రీశ్రీశ్రీ పిరంగిపురం ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టా మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సాయిబాబా దేవాలయం నుంచి ముత్యాలమ్మ గుడి వరకు అమ్మవారి విగ్రహాన్ని ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గణపతిపూజ, పుణ్యాహవాచకం, రక్షా బంధనం, దీక్షా రాధన, యాగశాల ప్రవేశం, అఖండ దీపారాధన, అమ్మవారి విగ్రహంకు జలాధివాసం పురోహితులు నిర్వహించారు. వేడుకల్లో కౌన్సిలర్ బండమీది మల్లేశం, మాజీ సర్పంచు ఎ ర్రగోని నర్సింహ, దివీస్ జీఎం పెండ్యాల సుధాకర్, శివప్రసాద్, అంకిరెడ్డిగూడెం సర్పంచు ముద్దం సుమిత్ర సత్తయ్య, సాయిరాం, ఊదరి నర్సింహ, ఎర్రగోని లింగస్వామి, సత్తయ్య, మల్లేశం, నరేష్, శంకర్, దివీస్ ఉద్యోగులు తదితరులున్నారు.

# ఘనంగా ఎంగిలిపువ్వు బతుకమ్మ సంబరాలు

నార్కట్‌పల్లి, అక్టోబర్ 14 (ప్రభాతవార్త)

ప్రకృతిని దేవతగా పూలను గౌరమ్మగా పూజించే మన తెలంగాణ సంస్కృతీ సాంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ సంబరాలు శనివారం మహాలయ అమావాస్య రోజున ఘనంగా ప్రారంభ మయ్యాయి. మండలంలోని అన్ని గ్రామాలలో ఎంగిలిపువ్వు బతుకమ్మను మహిళలు ఎంతో వేడుకగా జరుపుకున్నారు. తీరొక్కపూలతో అందంగా బతుకమ్మలను తీర్చిదిద్ది గౌరమ్మను ప్రత్యేకంగా పూజించి గ్రామాల్లోని మహిళలంతా ప్రధాన కూడళ్ళలో గౌరమ్మ పాటలను, బతుకమ్మ పాటలను పాడుతూ అమ్మవారిని ఆటపాటలతో పూజించారు. అన్ని గ్రామాలలో కూడా జరుపుకుంటున్న బతుకమ్మ సంబరాలకు స్థానిక ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.



నల్లగొండ వార్త

# టిఎస్‌పిఎస్‌సిని రద్దు చేయాలి

చౌటుప్పల్, అక్టోబర్ 14 (ప్రభాతవార్త)



టిఎస్‌పిఎస్‌సిని తక్షణం రద్దు చేయాలని బిఎస్‌పి నియోజకవర్గ ఇంచార్జీ అందోజు శంకరాచారి డిమాండ్ చేశారు. బిఎస్‌పి ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఎస్‌పిఎస్‌సి మూలంగా సుమారు 50 లక్షల నిరుద్యోగ కుటుంబాలు ఇబ్బందులకు గురౌతుందన్నారు. బాధిత కుటుంబా లను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తరగం సుభాష్ చంద్రబోస్, మస్కు నర్సింహ, పల్లె లింగస్వామి, వినోద్‌కుమార్, చుక్క లింగస్వామి, నరసింహ, బుగ్గ రాములు, రమేష్, నితీష్ తదితరులున్నారు.

# డిండి ప్రాజెక్టు నీళ్లు యాసంగికి విడుదల చేయాలి

**-సీపీఐ మండల సహాయ కార్యదర్శి నూనె రామస్వామి**

దేవరకొండ (ప్రభాతవార్త):



డిండి ప్రాజెక్టు నీళ్లు యాసంగికి విడుదల చేయాలని సీపీఐ మండల సహాయ కార్యదర్శి నూనె రామస్వామి కోరారు. ఈ సంవత్సరం వర్షాకాలంలో సరిపోను వర్షాలు కుర్వానందువల్ల పత్తి, వరి పంటలు సరిగా పడనందు వల్ల రైతులు నష్టపోవడం జరిగింది. యాసంగిలోనైనా ప్రాజెక్టు నీటి విడుదల చేస్తే ఆరుతడి పంటలైన వేరుసెనగ జొన్న ఇతర పంటలు వేయిస్తే రైతులకు, కూలీలకు కొద్దిగా పని దొరికే అవకాశాలు ఉన్నందున అదేవిధంగా బర్లు, గొర్ల పశువులకు మేత ఇబ్బందులు లేకుండా ఉంటుందని, ఇప్పుడే ఎండలు కొడుతున్నందువల్ల పచ్చి గడ్డి ఎడిపోవడం జరుగుతుందని, వేసవి కాలంలో భూగర్భ జలాలు పెరుగుతాయని, లేనిచో తాగునీటి కూడా ఇబ్బంది జరుగుతుందని ఆయన అన్నారు.

# డిండిలో నగదు పట్టివేత

డిండి, అక్టోబర్ 14 (ప్రభాతవార్త)



డిండి మండలకేంద్రంలో పోలీసులు డిండి సబ్‌ఇన్‌స్పెక్టర్ దేరంగుల సైదులు ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహిస్తుండగా ఎలాంటి అనుమతులు లేకుండా తీసుకువెళ్తున్న డబ్బులను స్వాధీనం చేసుకుని సంబంధిత శాఖకు పంపించినట్లు డిండి ఎస్ఐ తెలిపారు. ఇందుకు సంబంధించి ఎస్ఐ అందించిన వివరాల ప్రకారం డిండికి చెందిన సింకారి మల్లాజి అనే వ్యక్తి ఎలాంటి వివరాలు లేకుండా తీసుకువెళ్తున్న రూ.1లక్షా ఐదు వందల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ దాడులలో ఎస్ఐ దేరంగుల సైదులుతోపాటు హోంగార్డు కాశయ్య తదితరులు ఉన్నారు.

# సమస్య పరిష్కారానికి కృషి చేస్తా

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త*

నార్కట్‌పల్లి పట్టణ కేంద్రానికి చెందిన వ్యాపారస్తులు పట్టణంలో తలెత్తుతున్న సమస్యల పరిష్కారానికి , వ్యాపారస్థుల సంక్షేమానికి కృషి చేయాలని పట్టణ వ్యాపారస్తులు స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్యను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకుని విన్నవించుకున్నారు.సంఘం అధ్యక్షుడు బోడ వెంకన్న మాట్లాడుతూ అన్యరాష్ట్రాలనుండి వచ్చి ఇక్కడ వ్యాపారాలను గమనించి ప్రజలను మోసం చేయడానికి ప్రస్తుత వ్యాపారాలను దెబ్బతీసేవిధంగా పట్టణంలో ఖాళీగా ఉన్న దుకాణ సముదాయాలను అత్యధిక అద్దె చెల్లిస్తామని నమ్మించి అత్యధిక డిపాజిట్లు చేస్తామని యజమానులకు నమ్మబలికి వ్యాపార కాంప్లెక్స్ షాపులను అద్దెకు తీసుకుని నాసిరకం వస్తువులను అందుబాటులోకి తెచ్చి తక్కువ ధరకు ఇస్తామని వినియోగదారులను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అంతే కాకుండా వ్యాపార విభేదాలను సృష్టించి మనస్ఫర్థలను పెంచుతున్నారని ఎమ్మెల్యేకు తెలిపారు.కావున అన్యరాష్ట్రాల వారు ముఖ్యంగా మార్వాడి వారికి వ్యాపారానికి అనుమతులు ఇవ్వకుండా చూడాలని కోరారు.ఇలాంటి పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో పట్టణ వ్యాపరస్థుల సంక్షేమానికి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరగా వారి సమస్యలను పరిష్కరించడానికి పూర్తి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో వ్యాపార అసోసియేసన్ ఉపాధ్యక్షుడు కొప్పు అంజన్ గౌడ్, సంఘం సభ్యులు బోయపల్లి శ్రవణ్ గౌడ్, పసునూరి శివరాం గుప్త, పల్లెర్ల నాగరాజు, రమేశ్ రెడ్డి, కన్నెబోయిన లింగస్వామి, చొల్లేటి శ్రీనివాసాచారి, నల్లగొండ రాంబాబు, కానుకుర్తి శ్రీనివాస్, కనకారావు, గుంటోజు రమేశ్, బొల్లం సంతోష్, అందోజు మహేంద్రచారి, పల్లెర్ల సత్యనారాయణ, షణ్ముఖ చారి, తండా వెంకన్న, బుచ్చి రెడ్డి, నల్లగొండ నాగరాజు, అర్థం శ్రీనివాస్, వర కుమార్, బెల్లి దశరథ, శంకరాచారి, సత్యనారాయణ, రామాచారి, తడకమల్ల ప్రసాద్ , గర్దాస్ వెంకటేశ్వర్లు, అద్దంకి శ్రీశైలం చారి, ఎలక్ట్రీషన్ సంఘం అధ్యక్షుడు మర్రి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ సంబురాలు

*చిట్యాలరూరల్, అక్టోబర్ 14,ప్రభాతవార్త*

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిరూపంగా నిలిచే బతుకమ్మ పండుగ సంబురాలను చిట్యాల మండల వ్యాప్తంగా మహిళలు, యువతులు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో..అంటూ శనివారం సాయంత్రం ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు తొలి రోజు ఎంగిలిపూల బతుకమ్మతో ఘనంగా ప్రారంభమయ్యాయి. మహిళలు రంగురంగుల పూలను సేకరించి అందంగా పేర్చి ఇళ్లలో పూజలు నిర్వహించారు.అనంతరం బతుకమ్మలను గ్రామ ప్రధాన కూడళ్లు, ఆలయాల ఆవరణలో ఒకచోట చేర్చి వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ, జానపద డీజే పాటలతో లయబద్ధంగా ఆడిపాడారు. అనంతరం బతుకమ్మలను సమీపంలోని చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఈ ఏడాది అధికారికంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించడం లేదు. ఆయా గ్రామాల మహిళా సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు స్థానికులతో కలిసి బతుకమ్మ ఆడారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.



# కంఠమహేశ్వర స్వామి ఆలయానికి రూ.2.50లక్షలతో గ్రిల్స్ ఏర్పాటు

*చిట్యాలరూరల్, అక్టోబర్ 14, ప్రభాతవార్త*



చిట్యాల మండలంలోని వెలిమినేడులో కొలువైన శ్రీకంఠమహేశ్వరస్వామి దేవాలయం అభివృద్ధి పనులకు అదే గ్రామానికి చెందిన ప్రవాస భారతీయుడు,నాతి లక్ష్మీనర్సింహా ఫౌండేషన్ చైర్మన్ డా. నాతి శ్రీనివాసులు సుమారు రూ.2.50లక్షల విలువైన గ్రిల్స్‌ను ఏర్పాటు చేయించారు. ఈమేరకు ఆయన పంపించిన చెక్కును ఫౌండేషన్ తరుపున తన సోదరులు నాతి కాటమయ్య, నాతి స్వామిలు గౌడ సంఘం నాయకుల సమక్షంలో వెల్డర్ చీమల శ్రీనుకు శనివారం అందజేశారు. దేవాలయ అభివృద్ధికి కృషిచేసిన శ్రీనివాస్ మరియు కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు నాతి వెంకటరామయ్య,అంతటి స్వామి, నాతి గోపాల్, అంతటి సత్తయ్య, నాతి రాఘవేంద్ర, లగ్గోని సత్తయ్య,అంతటి నరసింహగౌడ్, నాతి స్వామి,పబ్బు వెంకటేశం,పబ్బు చంద్రశేఖర్‌గౌడ్, కొమ్మగోని భిక్షం,అంతటి సాయి,వీరమల్ల కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

# ప్రవళిక కుటుంబానికి నష్ట పరిహారం ఇవ్వాలి

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త*

పోటీ పరక్షలు వాయిదా పడుతుండడంతో తీవ్ర మనస్థాపానికి గురైన మహబూబాబాద్ జిల్లా తొర్రూరుకు చెందిన మర్రి ప్రవళిక ఇటీవలి హైద్రాబాదు హాస్టల్లో పరీక్షలకు సిద్ధమవుతూ కుటుంబానికి ఆసరాగా ఉండాలనుకుని చదువుతూ ప్రస్థుత పరిస్థితులను చూసి తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నందున ఆమె కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయల నష్ట పరిహారాన్ని చెల్లించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కోమ్ము యాదయ్యడిమాండ్ చేశారు.నీరు నిధులు నియామకాలు అన్న నినాదంతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగుల ఆత్మహత్యల పరంపర కొనసాగడం శోచనీయమైన విషయమని ఇది ప్రభుత్వ హత్యగా పరిగణించాల్సి వస్తుందని ఆయన అన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన "చేయూత"

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త*



మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామానికి చెందిన ఈపూరి వెంకటేశ్వర్లు అనారోగ్యం కారణంగా బాధపడుతూ ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకుని చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు.కార్యక్రమంలో ఎంపిటిసి చిరుమర్తి యాదయ్య, సర్పంచ్ యానాల మాధవి అశోక్ రెడ్డి మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.




# వచ్చేది విద్యార్థుల రాజ్యమే మేడి ప్రియదర్శిని

*చిట్యాల, అక్టోబర్ 14, ప్రభాతవార్త:*



గ్రూప్ 2 అభ్యర్థి ప్రవళిక మరణించడంపై బహుజన్ సమాజ్ పార్టీ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి మేడి ప్రియదర్శిని తీవ్ర విషాదాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర కమిటి పిలుపు మేరకు శనివారం హైద్రాబాద్ విజయవాడ హైవేపై చిట్యాల బస్‌స్టాప్ దగ్గరలో రోడ్డుపై బైఠాయించారు. మేడి ప్రియదర్శిని మాట్లాడుతూ చేసే ప్రభుత్వం విడుదలచేసిన గ్రూప్ 1, గ్రూప్ 2 వరుస లీకులు వాయిదాలతో విరక్తి చెంది హైద్రాబాద్ నగరం నడిబొట్టున ప్రవళిక అనే నిరుద్యోగ ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకర మన్నారు. ఆమె మరణానికి సిఎం కెసిఆర్ టిఎస్‌పిఎస్‌సి బోర్డు ఎకరమని మండిపడ్డారు. డిఎస్‌సి అభ్యర్థి ప్రవళిక ఆత్మహత్యకు ప్రభ్వుం బాధ్యత వహించాలని దీనికి సంఘీభావం సడక్ బంద్ నిర్వహిస్తున్నా మన్నారు. హైవేను దిగ్బంధం చేసిన బిఎస్‌పి నాయకులు పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బొడ్డు కిరణ్, జిల్లా ఇంచార్జి పంబల అనిల్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ ప్రసాద్, జిల్లా నాయకులు, వంటెపాక యాదగిరి, గ్యార మారయ్య, పెరిక అభిలాష్, వినోదచారి, గద్దపాటి రమేష్, శోభ, రామన్నపేట మండల అధ్యక్షులు మేడి సంతోష్,కేతేపల్లి మండల అధ్యక్షులుఎడ్ల విజయ్, గునిరాజు,మేడి వాసుదేవ్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# బుద్ధవనాన్ని చూచి మైమరిచిన దక్కన్ కాలేజీ విద్యార్థులు

**విశిష్టతలను వివరించిన శివనాగిరెడ్డి**

**బుద్ధవనం శిల్పాలు అదరహో**

**డెక్కన్ కాలేజీ విద్యార్థులు**

*నాగార్జునసాగర్, అక్టోబర్ 14,ప్రభాతవార్త:*



తెలంగాణ ప్రభుత్వం నాగార్జునసాగర్‌లో నిర్మించిన బుద్ధవనం ప్రాజెక్టు తమను ఎంతో ఆకట్టుకుందని పూణేలోని డెక్కన్ కాలేజీలో ఎం.పి. పురావస్తు శాస్త్రం చదువుతున్న విద్యార్థులు అన్నారు. ఆచార్య గన్‌వీర్ ఆధ్వర్యంలో 40మంది విద్యార్థులు, బుద్ధక్షేత్రాల ఆధ్వర్యయంలో భాగంగా శనివారం నాడు వారు బుద్ధవనాన్ని సందర్శించారు. బుద్ధవనం ప్రత్యేక అధికారి, మల్లేపల్లి లక్ష్మయ్య ఆదేశాలపై బుద్ధవనం ప్రాజెక్టుకు బుద్ధిస్ట్ ఎక్స్‌పర్ట్ కన్సల్టెంట్ పురావస్తు పరిశోధకుడు ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ సిఈఓ డా. ఈమని శివనాగిరెడ్డి డెక్కన్ కాలేజీ విద్యార్థులను బుద్ధవనం లోని ఎంట్రెన్స్‌ప్లాజా, బుద్ధ చరితవనం, జాతకవనం, ధ్యానవనం, స్థూపవనం, మహాస్తుపాల గురించి వివరించగా వారు ఆసక్తికరంగా విని బుద్ధవనం లాంటి బుద్ధ వారసత్వ థీమ్ పార్కు మేమెక్కడ చూడ లేదన్నారు. బుద్ధుని జీవిత జాతక కథలు, బుద్ధ చిహ్నాలు, వాస్తు విశేషాలుపై విద్యార్థుల ప్రశ్నలకు శివనాగిరెడ్డి సాదరంగా సమాధానాలు ఇచ్చారు.

# కాంగ్రెస్‌లో బీసీ టిక్కెట్లు ఎవరికో ...?

**- భువనగిరి ఎంపీ పరిధిలో బీసీలకు రెండు సీట్లు ?**
**- ఉదయ్‌పూర్ డిక్లరేషన్ అమలుపై ఉత్కంఠ**
**- భువనగిరి, ఆలేరు, మునుగోడు, జనగామ స్థానాలపై ఆసక్తి**



**గుండాల, ప్రభాతవార్త :** భువనగిరి పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు కేటాయించే స్థానాలపై ఉత్కంఠ నెలకొంది. ఏఐసీసీ ఉదయ్‌పూర్ డిక్లరేషన్ ప్రకారం ఒక్కో లోక్ సభ స్థానం పరిధిలో రెండు సీట్లు బీసీలకు కేటాయించాలని తీర్మానించిన విషయం తెలిసిందే. భువనగిరి లోక్ సభ పరిధిలోని 7 నియోజకవర్గాల్లో తుంగతుర్తి, నకిరేకల్, ఎస్సీ రిజర్వుడ్ కాగా .. మిగతా ఐదింటిలో బీసీలకు రెండు స్థానాలు దక్కే అవకాశం ఉంది. అయితే ఆ రెండు స్థానాలు ఏంటని దానిపై ఆసక్తి నెలకొంది. సామాజిక సమీకరణలో ఎక్కడ ఎవరికి టిక్కెట్ దక్కుతుందో .. ఎవరికి కోత పడుతుందోనన్న చర్చ జోరుగా సాగుతుంది. భువనగిరి లోక్ సభ పరిధిలోని ఐదు జనరల్ స్థానాలకు మూడింట్లో బీసీ లీడర్‌లు పోటీ పడుతున్నారు. వీటిలో భువనగిరి, ఆలేరు, జనగామ నియోజకవర్గాలు ఉన్నాయి. ప్రధానంగా భువనగిరి నియోజకవర్గం నుండి పంజాల రామాంజనేయులుగౌడ్, పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్, పోత్నక్ ప్రమోద్‌కుమార్, ఆలేరులో బీర్ల ఐలయ్య, మునుగోడు నియోజకవర్గంలో కైలాస్ నేతలు పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. కాగా యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా కొనసాగిన కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఇటీవల బీఆర్ఎస్‌లో చేరి తిరిగి కాంగ్రెస్ గూటిలో చేరడంతో బీసీల నుండి పోటీ చేయాలనుకుంటున్న అభ్యర్థుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతుంది. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గం నుండి రెండు స్థానాలకు బీసీ అభ్యర్థులకు కేటాయించాలని, పార్టీ అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన తరుణంలో భువనగిరి నియోజకవర్గం బీసీలకే కేటాయించాలంటూ ఏకంగా భువనగిరి నియోజకవర్గం పరిధిలోని బీసీ నేతలందరూ ఒక వేదికపైకి వచ్చి గళం విప్పారు. దీంతో భువనగిరి నియోజకవర్గం బీసీలకు కేటాయిస్తే దాని ప్రభావం ఆలేరు నియోజకవర్గంపై పడే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆలేరు భువనగిరి నియోజకవర్గం స్థానాలు బీసీలకు కేటాయిస్తే జనరల్ కేటగిరికు చెందిన వ్యక్తుల నుండి కొంత వ్యతిరేకత వచ్చే అవకాశాలు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు ఆరా తీస్తున్నారు. వాస్తవంగా ఆలేరు నియోజకవర్గం నంఉడి గత మూడు పర్యాయాలుగా బీసీ కేటగిరిలకే రిజర్వ్ చేశారని, మరోసారి ఇదే సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇవ్వాలని బీసీ సామాజిక వర్గం నుండి పోటీ చేయాలనుకుంటున్న బీర్ల ఐలయ్య అధిష్టానం వద్ద గట్టి ప్రయత్నాలు చేశారు. ఫలితంగా ఇప్పటికే బీర్ల ఐలయ్యను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎంపిక చేసినట్లు స్పష్టంగా తెలుస్తున్న అధికారికంగా ప్రకటన వెలువడాల్సి ఉంది. ఆలేరు నియోజకవర్గం బీసీలకు కేటాయిస్తే భువనగిరి నియోజకవర్గ జనరల్ కేటగిరికి కేటాయించి అవకాశాలు కనిపిస్తున్నాయి. కాగా ఇది ఏమైనా జిల్లాలో బీసీలకు కేటాయించి రెండు స్థానంలో ఒకరు గౌడ్ సామాజిక వర్గానికి, మరొకటి గొల్ల, కురుమల సామాజిక వర్గానికి కేటాయించే పరిశీలన అధిష్టానం పూర్తి చేసినట్లు తెలుస్తుంది. వాస్తవంగా ఆలేరు నియోజకవర్గంలో గౌడ, గొల్ల కురుమల సామాజిక వర్గాలు సమ ఉజ్జీలుగా ఉన్నట్లు తెలుస్తుంది. ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుండి గౌడ సామాజిక వర్గం నుండి పోటీ చేయడానికి పార్టీ తరుపున ఎవరు ముందుకు వచ్చినట్లు కనిపించకపోతుండడంతో గొల్ల, కురుమల సామాజిక వర్గం నుండి అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం భావిస్తున్న తరుణంలో బీర్ల ఐలయ్యకే టిక్కెట్ దక్కే అవకాశాలు పుష్పలంగా కనిపిస్తున్నాయి. బీసీకే కేటాయించాల్సి వస్తే వీరిద్దరిలో ఒకరికి వచ్చే ఛాన్స్ ఉంది. అలాగే కాంగ్రెస్‌లో బలమైన బీసీ నేతగా పేరుండి ఆలేరు టిక్కెట్ బీర్ల ఐలయ్య ఆశిస్తున్నారు. నేడు ప్రకటించనున్న అభ్యర్థుల జాబితాలో ఆలేరు. భువనగిరి అభ్యర్థుల పేర్లు వెల్లడి అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి.

# భువనగిరిలో ప్రజా ఆశీర్వాద సభకు భారీ ఏర్పాట్లు

**- పది ఎకరాలలో సభ, లక్ష మందిని తరలించే యత్నం**
**- ప్రభుత్వం జూనియర్ కళాశాల ఆవరణలో ముమ్మరంగా జరుగుతున్న ఏర్పాట్లు**
**- పరిశీలించిన ఎమ్మెల్యే పైళ్ల**
**- వరుస విజయాల సెంటిమెంట్ సభ స్థలం**



**భువనగిరి ప్రభాతవార్త :** ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 16న భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా ఆశీర్వాద సభా ఏర్పాట్లను ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ముమ్మరంగా చేస్తున్నారు. ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ పాల్గొని సభకు భువనగిరి నియోజకవర్గ వ్యాప్తంగా లక్ష మందిని తరలించాలని ఎమ్మెల్యే పార్టీ శ్రేణులతో సన్నాహక సమావేశాలు నిర్వహించారు. చక చకగా జరుగుతున్న ఏర్పాట్లను ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పార్టీ నాయకులతో కలిసి ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ తగు సూచనలు, సలహాలు ఇస్తున్నారు. సభకు వచ్చే ప్రజల వాహనాలకు భువనగిరి కిలా పక్కన పది ఎకరాల స్థలాన్ని పార్కింగ్ కేటాయించారు. సభకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పార్టీ వాలంటీర్లు చర్యలు తీసుకుంటున్నారు. నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రగతి భవనంలో క్యాబినెట్ మంత్రుల ఎమ్మెల్యేల సమావేశంలో మ్యానిఫెస్టోను విడుదల చేసి అభ్యర్థులకు బీ ఫారాల అందజేయున్నారు. అనంతరం హుజురాబాద్‌లో జరిగే బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొని ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుడుతారు. 16వ తేదీన జనగాంలో జరిగే రెండవ ఎన్నికల బహిరంగ సభలో పాల్గొని సాయంత్రం నాలుగు గంటలకు భువనగిరిలో జరిగే మూడవ ఎన్నికల ప్రచార సభలో పాల్గొంటారు. కేసీఆర్ పాల్గొనే బహిరంగ సభను విజయవంతం చేయడానికి కార్యకర్తలు తరలించేటంలో నిమగ్నమయ్యారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో ఎన్నికల జోష్ మొదలైంది. ఎన్నికల సభ ఏర్పాట్ల జూనియర్ కళాశాల మైదానం సందడిగా మారింది.



# మరో ఐదు రోజులపాటు సాగర్ నీరు విడుదల పొడగింపు

**ఎమ్మెల్యే శానంపూడి అభ్యర్థన మేరకు సిఎం ఆదేశాలు**

**నేరేడుచర్లటౌన్ ఆక్టోబర్ 14 ప్రభాతవార్త :** నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలో ప్రస్తుత వానాకాలం పంటకు రైతులు సాగు చేసిన పంట ఎండిపోతున్న విషయాన్ని తెలుసుకొన్న హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి పంట పొలాలను పరిరక్షించాలని లక్ష్యంతో సిఎం కెసిఆర్‌ను కలిసి నీటి విడుదలను పొడగించాలని కోరగా ఆయన అభ్యర్థన మేరకు మరో 5రోజుల పాటు సాగర్ నీటి విడుదల కొనసాగింపుకు ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారని ఎమె మ్మల్యే శానంపూడి సైదిరెడ్డి శనివారం ఫోన్ ద్వారా విలేకరులకు తెలిపారు. ఈ సంవత్సరం ప్రాజెక్ట్‌లోకి నీరు సమృద్ధిగా నీటి వరద రాలేదు. దీంతో ఈ ఏడాది వానాకాలం పంటకు సాగర్ నీటిని విడుదల చేయని విషయం విదితమే. ఆయకట్టు పరిధిలో రైతులు బోర్లు, బావులు ఆధారంగా చేసుకొని వరిసాగు చేపట్టారు. వర్షాలు సకాలంలో కురవక భూగర్భ జలాలు అడుగంటి పోయి పొలాలు ఎండిపోయే దుస్థితికి చేరుకున్నాయి. ఈ పరిస్థితిని గమనించిన ఎమ్మెల్యే సైదిరెడ్డి రైతుల పక్షాన చొరవచూపి ఈనెల 7 నుండి 15వరకు నీటిని విడుదల చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి విడుదల చేయించారు. అయినప్పటికీ నియోజకవర్గంలో సాగు చేస్తున్న వ్యవసాయ క్షేత్రంతో పాటు చెరువుల్లో నీరు చేరింది. ఇంకా పూర్తిస్థాయిలో రైతుల పొలాల్లోకి నీరు చేరకపోవడంతో పంటపొలాలు ఎండి పోయే పరిస్థితి నెలకొనడంతో రైతులు ఆయన దృష్టికి మరో వారం రోజులపాటు నీటిని విడుదల చేస్తే పూర్తిస్థాయిలో పంటచేతికి వస్తుందని రైతులు ఎమ్మెల్యేను కోరారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే సిఎం కెసిఆర్‌ను ఒప్పించి మరో 5రోజులపాటు నీటిని విడుదల చేసేందుకు నీటి పారుదలశాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. మరోమారు నీటి విడుదల పొడగింపుకు కృషి చేసిన ఎమ్మెల్యే చొరవ పట్ల రైతులు ఆనందం వ్యక్తం



# న్యాయవాదుల సమస్యల పరిష్కారంలో కేసీఆర్ ప్రభుత్వం ముందుంది

**-రాష్ట్ర ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ వినోద్‌కుమార్**

భువనగిరి ప్రభాతవార్త: తెలంగాణ ఏర్పాటులో న్యాయవాదుల కృషి ఎంతో ఉందని తెలంగాణ ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. నల్లగొండ ఉమ్మడి జిల్లా న్యాయవాదుల సమావేశం భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగారం అంజయ్య ఆధ్వర్యంలో శనివారం వీర హోటల్లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. న్యాయవాదుల సమస్యల పరిష్కారంలో తెలంగాణ ప్రభుత్వం ముందుందన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు న్యాయవాదులంతా కలిసికట్టుగా పనిచేసి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పాటులో న్యాయవాదుల కృసి ప్రశంసనీయమని, ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలును ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేసి బంగారు తెలంగాణ అభివృద్ధి కోసం



పాటుపడుతున్న ప్రజా నాయకుడని అన్నారు. మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటుకు మేధావులైన న్యాయవాదులు కృషిచేసి తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పైళ్ల లింగారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సిద్ధిరాములు, జయపాల్, డప్పు మల్లయ్య, కేశవరెడ్డి, వీరస్వామి, గొట్టిపాముల బాబురావు, మాధవరెడ్డి, రావుల రవీందర్‌రెడ్డి, జూకంటి రవీందర్, సుధగాని శంకర్ గౌడ్, నల్లగొండ సూర్యపేట రామన్నపేట చౌటుప్పల్, ఆలేరు భువనగిరి ఉమ్మడి నల్లగొండ జిల్లా అడ్వకేట్స్ పాల్గొన్నారు.



# నీరు పోసి మొక్కను బతికించుకుందాం ఓటువేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

నినాదాలతో హోరెత్తిన సూర్యాపేట జిల్లా

గ్రామాలలో మున్సిపాలిటీలలో ప్రత్యేక కార్యక్రమాలు...

జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు




**ప్రభాతవార్త సూర్యాపేట :** నీరు పోసి మొక్కను బతికించుకుందాం-ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం అనే పిలుపుతో శనివారం ఉదయం సూర్యాపేటలోని భవిత జూనియర్ కళాశాల విద్యార్థులు, మెప్మా స్వయం సహాయక సంఘాలు, రిసోర్స్ పర్సన్‌లతో నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు ప్రారంభించారు. ర్యాలీ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటు విలువ తెలియాలి, ఓటు వేయడానికి పెద్ద ఎత్తున తరలిరావాలని, 95% ఓటు హక్కును వినియోగించుకోవాలని స్వీప్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగం ద్వారా ఉత్తమమైన పాలకులను ఎంపిక చేసుకునే అవకాశం ప్రతి పౌరునికి ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో వర్షాభావ పరిస్థితుల వల్ల మొక్కలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని మొక్కలను మరచిపోకుండా నీరు పోసే విధంగా ఒక వారం పాటు అవగాహన కార్యక్రమాలు చేపట్టడానికి పిలుపునివ్వడం జరిగిందని కలెక్టర్ అన్నారు. జిల్లాలో కమిషనర్, తాసిల్దార్, ఎంపీడీవోలు, గ్రామపంచాయతీ సెక్రటరీలు, ఏపీవోలు,ఐకెపి ,సిబ్బంది అన్ని మున్సిపాలిటీలలో గ్రామాలలో మొక్కలకు నీళ్లు పోసి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీలు చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు . జిల్లాలో 7రోజులు ప్రత్యేక ప్రణాళికతో పలు అహగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు.ప్రతి ఒక్కరూ మొక్కలను బతికించడానికి సన్నద్ధం కావాలన్నారు.అనంతరం విద్యార్థినులచే మానవహారం నిర్వహించి,అనంతరం నీరు పోసి మొక్కను బ్రతికించుకుంటాం- ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటాం అని ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, మండల తహశీల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, డిపిఆర్ఓ ఏ.రమేష్ కుమార్,మెప్మా పీడీ రమేష్‌నాయక్, భవిత జూనియర్ కళాశాల కరస్పాండెంట్ మారం వెంకట్‌రెడ్డి, మున్సిపల్ అధికారులు ఎండి గౌసుద్దీన్, ఎస్ఎస్ఆర్ ప్రసాద్,శ్రవణ్‌కుమార్,డిఐ ఈ.మల్లేశం పాల్గొన్నారు. కలెక్టరేట్‌లో....జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నీరు పోసి మొక్కను బ్రతికించుకుందాం- ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం కలెక్టరేట్లో నిర్వహించిన స్వీప్ కార్యక్రమం...జిల్లా అధికారులు జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు కలెక్టరేట్లోని మొక్కలకు నీళ్లు పోసి అనంతరం పెద్ద ఎత్తున నీరు పోసి మొక్కను బ్రతికించుకుందాం -ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ కిరణ్ కుమార్,డీఎఫ్ఓ సతీష్‌కుమార్,హార్టికల్చర్ అధికారి శ్రీధర్, ఏవో సుదర్శన్‌రెడ్డి,జెడ్పీ సీఈవో సురేష్, డిఎస్ఓ, వ్యవసాయ అధికారి రామారావునాయక్ ,సిపిఓ వెంకటేశ్వర్లు, పరిశ్రమలశాఖ అధికారి తిరుపతయ్య,పశుసంవర్ధక అధికారి శ్రీనివాసరావు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల నేపథ్యంలో ఎంసిఎంసిపై అవగాహన కార్యక్రమం : కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

**ప్రభాతవార్త సూర్యాపేట :** జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పాత్రికేయ ప్రతినిధులు ఎంసిఎంసిపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావ్ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎంసిఎంసి విధివిధానాలపై పాత్రికేయుల ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దినపత్రికలలో పెయిడ్‌న్యూస్, ఎలక్ట్రానిక్ మీడియా, కేబుల్ నెట్ వర్క్ ప్రకటనలు కమిటీ పరిశీలిస్తోందన్నారు. రోజువారీ వచ్చే ప్రకటనలను డి.ఐ.పి.ఆర్., డి.ఏ.వి.పి రేట్ల ప్రకారంగా అంచనా వేసి తదుపరి చర్యలు చేపడతామన్నారు. జిల్లాలో పనిచేయుచున్న పాత్రికేయులు ఎన్నికల నేపథ్యంలో ఎంసిఎంసిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. తదుపరి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎంసిఎంసి విధివిధానాలపై ఎస్.ఎల్.ఎం.టి రమేష్ ఆధ్వర్యంలో పాత్రికేయులు అవగాహన కల్పించనైనదని కలెక్టర్ తెలిపారు. ఈసమావేశంలో డి.పి.ఆర్.ఓ రమేష్‌కుమార్, డిఈఐ. ఈ.మల్లేశం, డిఆర్డీఓ కిరణ్‌కుమార్, డిఎఫ్ఓ సతీష్‌కుమార్, డిఎంఓ శర్మ, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ఎంసిఎంసి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** ఎంగిలి పూల బతుకమ్మ పండుగ సందర్భంగా శనివారం యాదగిరిగుట్ట మల్లాపురం గ్రామంలో శ్రీరామ్‌నగర్ కాలనీలో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అందులో భాగంగా మహిళలు తీరొక్క పువ్వులతో బతుకమ్మలను పేర్చి కోలాటాలతో నృత్యాలతో తెలంగాణ సాంప్రదాయ బద్ధంగా ఎంగిలిపూల బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు, పిల్లల ఆటపాటలు ఆకర్షణీయంగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో గ్రామ 1వ వార్డు మెంబర్ పల్లెపాటి మమత, ఇండ్ల అరుణ, ఇండ్ల విజయ, ఇండ్ల సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రీశుని సన్నిధిలో ఘనంగా బతుకమ్మ సంబురాలు



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీలక్ష్మి నరసింహస్వామి వారి ఆలయంలో ఎంగిలిపూల బతుకమ్మ పండుగ సంబురాలు శనివారం ఘనంగా నిర్వహించారు. మొదటి రోజు శ్రీస్వామి వారి ప్రధాన ఆలయ తూర్పు మాఢ వీధుల్లో బతుకమ్మ పండుగలో స్థానికులు, మహిళా భక్తులు అత్యధికంగా పాల్గొన్నారు. బతుకమ్మలను పేర్చి శ్రీస్వామి వారి సన్నిధికి వచ్చిన మహిళలకు దేవస్థాన సిబ్బంది మంగళవాయిద్యాల నడుమ ఘనస్వాగతం పలికారు.

# ఎలక్షన్ ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ప్రారంభం

ఐ.టి.సంబంధించిన యాప్‌లను సద్వినియోగం చేసుకోవాలి :

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావ్

**ప్రభాతవార్త సూర్యాపేట :** జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కలెక్టరేట్‌లోని ఎలక్షన్ ఇంటిగ్రేటెడ్ కంట్రోల్‌రూమ్‌ను జిల్లా యస్.పి.రాహుల్ హెగ్డేతో కలసి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావ్ ప్రారభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ సూచనల మేరకు ఐ.టి.కి సంబంధించిన యాప్ లను అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకేంద్ర 24ఇంటు 7సర్వీస్ అందిస్తుందని తెలుపుతూ ఎన్నికల సందర్భంగా ఏమైనా సమస్యలు ఉత్పన్నాయితే 1950 ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. ఈకేంద్రం ద్వారా సి.విజిల్, ఎం.జి.ఆర్.ఎస్ సమస్యల పరిష్కారాలు,ఎన్. కోర్ అనుమతులు మొదలగు వాటి గురించి ఈ కేంద్రము పని చేస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో డి.హెచ్.ఓ శ్రీధర్‌గౌడ్, ఏ.ఓ.సుదర్శన్‌రెడ్డి,ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన జిల్లా ఎస్పీ



**ప్రభాతవార్త సూర్యాపేట :** శనివారం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ చాంబర్ నందు జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావును మర్యాదపూర్వకంగా కలిసిన నూతన జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే. ఆనంతరం సాధారణ ఎన్నికలు 2023, లా అండ్ ఆర్డర్‌పై వారు చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపారు.

# 108లో మహిళ ప్రసవం

పురుడు పోసిన సిబ్బంది... తల్లి బిడ్డలు క్షేమం




**మిర్యాలగూడ క్రైం,అక్టోబర్ 14 ప్రభాతవార్త :** భరించలేని నొప్పులతో బాధపడుతున్న అ మహిళ ప్రసవ వేదన చూడలేక..సిబ్బంది సమయస్ఫూర్తి చూపారు. అంబులెన్స్ అసుపత్రిగా మారింది. సిబ్బంది వైద్యులు (మంత్రసాని)గా మారి ప్రసవ వేదన పడుతున్న అ మహిళకు పురుడు పోశారు..పండంటి బిడ్డకు అ తల్లి జన్మనిచ్చించి..అరోగ్యంగా ఉన్న తల్లి బిడ్డలను క్షేమంగా అసుపత్రికి చేర్చారు. 108 సిబ్బందికి అభినందనలు తెలిపిన సంఘటన శుక్రవారం రాత్రి మిర్యాలగూడలో చోటు చేసుకుంది. దామరచర్ల మండలం కెసిఅర్‌తండాకు చెందిన భానోతు సునీత రెండో కాన్పు కోసం మిర్యాలగూడ ఏరియా అసుపత్రికి వచ్చింది. తెల్ల రక్తకణాలు ఎక్కువగా ఉన్నాయని కాన్పు చేసి రిస్కు పడేందుకు ఇష్టపడని వైద్యులు అమెను జిల్లా కేంద్ర అసుపత్రికి తీసుకపోవాలని చెప్పడంతో 108 అంబులెన్స్‌లో నల్లగొండ వెళుతుండగా మార్గమధ్యంలో పురిటి నొప్పులు ఎక్కువగావడంతో సమయస్ఫూర్తితో వ్యవహరంచిన 108 పైలెట్ వెంకటేశ్వర్లు వాహనాన్ని రోడ్డు ప్రక్కన నిలువగా ఇఎమ్‌టి స్వప్న గర్భిణి వెంట ఉన్న బంధువుల సహాయంతో అంబులెన్స్‌లోనే పురుడు పోయడంతో సునీత బిడ్డకు జన్మనిచ్చింది. మెరుగైన వైద్య చికిత్స అందంచేందుకు అదే వాహనంలో నల్లగొండ అసుపత్రికి తరలించారు. 108 సిబ్బంది తీరు పట్ల పలువురు అభినందనలు వ్యక్తం చేశారు. గతంలో కూడా స్వప్న పలువురికి అంబులెన్స్‌లోనే పురుడు పోసి అందరిని మన్నలు పొందింది.

# చివరి భూములకు నీరందించి, పంటలను కాపాడాలి

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 14 (ప్రభాతవార్త)

నాగార్జునసాగర్ ఎడమకాలువ పరిధిలోని మిర్యాలగూడ మండలం ముల్కలకాలువ మేజర్‌ను శనివారం కిసాన్ కాంగ్రెస్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు,కాంగ్రెస్ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది రోజుల నుండి సాగర్ ఎడమకాలువకు నీటిని విడుదల చేసినప్పటికీ అరకొర నీటి విడుదలతో కాలువ చివరి భూములకు నీరందక పంట పొలాలు ఎండిపోతున్నాయన్నారు. ఎండిపోతున్న పంట పొలాలను కాపాడేందుకు అధిక క్యూసెక్కుల నీటిని వెంటనే విడుదల చేయాలన్నారు. ఎండిపోతున్న పంట పొలాలను కాపాడేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. వారి వెంట టిపిసిసి సభ్యులు చిరుమర్రి కృష్ణయ్య, మండలపార్టీ అధ్యక్షులు బసవయ్య, కందుల నర్సింహారెడ్డిలున్నారు.






## కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

ఆలేరు, అక్టోబర్ 14, (ప్రభాతవార్త):

ఆలేరు మున్సిపల్ పరిధిలో 6వ వార్డు బహదూర్ పేటకు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కమ్మంపల్లి శ్రీరాములు ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య చేస్తున్న సేవలను ఆకర్షితులై యాదగిరిగుట్ట తన నివాసంలో శనివారం రోజున రాష్ట్ర ఓబీసీ కార్యవర్గ సభ్యులు ఎగ్గిడి శ్రీశైలం సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. శ్రీరాములు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎంపీపీ గందమాల అశోక్, మండల అధ్యక్షులు కంద్లాజ్ వెంకటేశ్వర్లు, గుట్ట మండల అధ్యక్షులు కానుగు బాలరాజ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుద్యోగులారా ఆత్మహత్యలు చేసుకోకండి

మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 14 (ప్రభాతవార్త)



ఉద్యోగం రాదేమో నన్న భయంతో ఆత్మహత్యకు పాల్పడ్డ ప్రవళిక మృతి బాధకరమైన విషయమని, తమను పూర్తిగా కలచివేసిందని మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి అన్నారు.శనివారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయ రాజీవ్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఆత్మబలిదానాలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి దాపురించిందన్నారు. పరీక్షలన్నీ వాయిదా వేస్తూ కెసిఆర్ సర్కార్ నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకుంటుందన్నారు. ఇకపై రాష్ట్రంలో నిరుద్యోగులు ఎవరు ఆత్మహత్యలు చేసుకోవద్దని, రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, నిరుద్యోగులందరికి మేలు జరుగుతుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధానకార్యదర్శి చిలుకూరి బాలు, కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి,గంధం రామకృష్ణ, మోయిజ్, బెజ్జం సాయి, పొలగాని వెంకటేష్,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అజారుద్దీన్, అబ్దుల్లా, శరత్, ఇమ్రాన్, విష్ణు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి విడుదల పొడిగించాలి

మిర్యాలగూడ క్రైం,అక్టోబర్ 14 (ప్రభాతవార్త)



వర్షాలు కురవక ఎండిపోతున్న పొలాలు కాపాడేందుకు ప్రభుత్వం ఎడమకాలువ నీటి విడుదల పొడిగించాలని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ కోరారు. శనివారం మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వానాకాలం సరిగా వర్షాలు రాక సాగర్ డ్యాం నిండలేదని, దీంతో సాగర్ ఆయకట్టు నీరు విడుదల చేయలేదన్నారు. బోర్లు బావుల కింద నాట్లు వేసిన రైతులకు వర్షాభావ పరిస్థితుల వల్ల నష్టం వస్తుందన్నారు. వరి పొలాలు పొట్ట దశకు వచ్చినందున డెడ్‌స్టోరేజ్ ఉన్నప్పటికీ సిఎం కెసిఆర్ స్పందించి మరో పది రోజుల పాటు నీటి విడుదల పెంచాలని కోరారు. అధికారులు నిరవధికంగా 20 రోజులు నీటి విడుదల చేసి వరి పంటలు కాపాడాలని కోరారు.ఈ సమావేశంలో డిసిసిబి డైరెక్టర్ బంటు శ్రీనివాస్,బిఆర్ఎస్ నాయకులు గొంగిడి సైదిరెడ్డి, గోవిందర్‌రెడ్డి, మన్నెం లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నీరు పోసి మొక్కలను రక్షించండి:

మునగాల, అక్టోబర్ 14, (ప్రభాతవార్త):



నీరు పోసి మొక్కలను రక్షించండి ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి అని జిల్లా పరిషత్ సీఈఓ సురేష్‌కుమార్ అన్నారు. శనివారం వాటి ఆవశ్యకత గురించి తెలియజేస్తూ మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. జిల్లా కలెక్టర్ వెంకట్‌రావు ఆదేశాల మేరకు ఈ నెల 14 నుండి 20వ తేదీ వరకు నీరు పోసి మొక్కను బ్రతికించండి ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి అనే కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో హరితహారంలో నాటిన చెట్లకు, పల్లె ప్రకృతి వనంలోని మొక్కలకు నీటిని పోసి రక్షించాలని, ఓటు హక్కు కలిగి ఉన్న వారంతా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అన్నారు. ప్రతి ఒక్కరు వారి ఇంటి ముందు ఉన్న చెట్లకు, రోడ్డుపై ఉన్న చెట్లకు నీరుపోసి ఈ కార్యక్రమంలో అందరూ బాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఎంపీపీ శైలజ, ఏపీఓ నగేష్, ఉపాధి హామీ ఇబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

మిర్యాలగూడ క్రైం,అక్టోబర్ 14 (ప్రభాతవార్త



మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా శనివారం బతుకమ్మ వేడుకలను మహిళలు శాస్త్రోక్తంగా ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి అచార సంప్రదాయాలు అద్దం పట్టే బతుకమ్మ పండుగ పురస్కరించుకొని మహిళలు రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చారు.పెత్తర అమావాస్య రోజు ఎంగిలిపూల బతుకమ్మలను పట్టణంలోని ప్రభుత్వ జూనియర్‌కళాశాల, ఈదులగూడెం,హౌజింగ్‌బోర్డు, ఇందిరమ్మకాలనీ, బంగారుగడ్డ, ఎన్ఎస్‌పి క్యాంపు, వాడవాడలా పేర్చిన మహిళలు ఆట పాటలతో సందడి చేశారు. కోలాటలు, ఊయ్యాల పాటలతో బతుకమ్మను కొలుస్తూ తమతో పాటు పిల్లా పాపలను చల్లంగా చూడాలని కోరుతూ సమీపంలో ఉన్న చెరువు కుంటల్లో నిమజ్జనం చేశారు.అదే విధంగా మిర్యాలగూడ పట్టణంలోని నాగార్జున కళాశాల మైదానంలో మిర్యాలగూడ ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదే విధంగా మిర్యాలగూడ పట్టణంలోని 30వ వార్డులో కౌన్సిలర్ కుర్రా చైతన్యకోటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి చిరంజీవి,శేషాద్రి, ఇస్మాయిల్, నవీన్, దయాకర్‌రెడ్డి, అండాలు, అన్నపూర్ణ, పద్మ, స్వాతి, సోమేశ్వరి, నిర్మల తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.



## బంగారుబాబుకు డాక్టరేట్

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 14 (ప్రభాతవార్త)

దామరచర్ల మండలంలోని కేశవాపురం గ్రామానికి చెందిన అలంపల్లి బంగారుబాబు డాక్టరేట్ అం దుకున్నారు. ఉస్మానియా విశ్వ విద్యాలయ రసాయన శాస్త్ర విభాగ ప్రొఫెసర్ ఎకే దుర్గాభవాని ప ర్యవేక్షణలో నానో పదార్థాల తయారీ,వాటి అను వర్తనాల మీద చేసిన పరి శోధ నలకు గాను డాక్టరేట్ డిగ్రీని ప్రధానం చేశారు. బంగా రుబాబు గత 13 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్లోని వివిధ ప్రభుత్వ డిగ్రీకళాశాలల్లో రసాయనశాస్త్ర అధ్యాపకునిగా బోధనా రంగంలో రాణిస్తున్నారు. ఈయన ప్రస్తుతం కర్నూలులోని సిల్వర్‌జూబ్లీ ప్రభుత్వ కళాశాలలో అధ్యాపకులుగా పనిచేస్తున్నారు.పరిశోధన రంగంలో పిహెచ్.డి.పట్టా పొందడం మిత్రులు ఎస్ఐ బాబు, కానిస్టేబుళ్లు సంద్రాల సైదులు, నాగరాజు, బ్యాంక్‌మేనేజర్ పరమేష్, లెక్చరర్ ప్రశాంత్, రాజేందర్, నరేష్, వేణు, వెంకటేశ్వర్లు, బాలు తదితరులు అభినందించారు.



## మిర్యాలగూడను జిల్లాగా ఏర్పాటు చేయాలి

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 14 (ప్రభాతవార్త

నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయనున్న అభ్యర్థులు మిర్యాలగూడ జిల్లా ఏర్పాటుపై స్పష్టమైన హామీ ఇవ్వాలని మిర్యాలగూడ జిల్లా సాధన సమితి స్టీరింగ్ కమిటి సభ్యులు డాక్టర్ రాజు, మాలోతు దశరథనాయక్, కోలా సైదులుముదిరాజ్, మారం శ్రీనివాస్‌లు కోరారు. శనివారం స్థానికంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ, నాగార్జునసాగర్,హుజూర్‌నగర్ నియోజకవర్గంలో పోటీ చేయనున్న అభ్యర్థులు ఆయా నియోజకవర్గాల్లో ప్రజలు కోరుకుంటున్న జిల్లా ఏర్పాటుపై స్పష్టత ఇవ్వాలన్నారు. జిల్లా ఏర్పాటు విషయమై ఏళ్లతరబడి ఉద్యమం చేస్తున్నప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు.జిల్లా ఏర్పాటు విషయమై ఆయా పార్టీల అధిష్టానాలతో స్పష్టమైన ప్రకటన చేయించాలని కోరారు. లేని పక్షంలో ప్రధాన పార్టీలు ఇబ్బందులు పడాల్సి వస్తుందని హెచ్చిరించారు. ఈ సమావేశంలో జిల్లా సాధన సమితి నాయకులు జయరాజు, నగేష్,దుర్గయ్య, అంజయ్య, సైదానాయక్, శ్రీనివాస్, సైదులు, నీలా మోహన్‌రావు, ప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు

## క్షేత్రస్థాయిలో బిజెపి పటిష్టతకు కృషి

త్రిపురారం,14అక్టోబర్,(ప్రభాతవార్త):

క్షేత్రస్థాయిలో బిజెపి పటిష్టతకు కృషి చేయాలని పార్టీ నియోజకవర్గ కంటెస్ట్ ఎమ్మెల్యే పానుగోతు రవికుమార్ అన్నారు.మండలంలో వివిధ గ్రామాలలో బిజెపి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అమలు చేసే ప్రతి సంక్షేమ అభివృద్ధి పథకాలలో కేంద్రం నిధులు ఉన్నాయని వాటిపై ప్రజలకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పించి వారిని చైతన్య పరచాలని అన్నారు. ఈ సందర్భంగా పథకాల అమలుపై మహిళలతో సమావేశం నిర్వహించి చట్టసభల్లో 33శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం,5జి సేవలు,బేటిబచావో,బేటి పడావో ,370ఆర్టికల్ రద్దు,త్రిబుల్ తలాక్, ఆదివాసి గిరిజన మహిళను రాష్ట్రపతిని చేయడం బిజెపి సాధించిన విజయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మేదరి సైదులు, జిల్లా గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు ధనుంజయ నాయక్, వసంత్, బాబ్లీ , జగన్, సీతారాం,బాస్కర్,తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలి





మోతె, అక్టోబర్ 14, ప్రభాతవార్త:

పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి అన్నారు. శనివారం గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాల్లో బాగంగా బొడబండగూడెం, అన్నారుగూడెం, ఉర్లుగొండ కరక్కాయల గూడెం, రాంపురం తండా, నాగయ్యగూడెం, విబులాపురం తదితర గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ కార్డులను కాంగ్రెస్ ప్రబుత్వం ఏర్పడిన వెంటనే అమలు చేస్తుందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్రమైన అవినీతిమయం అయిందని దాని నుండి తెలంగాణ ప్రజలు విముక్తి పొందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని తెలిపారు. డబల్‌బెడ్ రూమ్ ఇళ్లను బీఆర్ఎస్ కార్యకర్తలకు ఇచ్చుకున్నారని, గత కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ఇందిరమ్మ ఇల్లు పథకంలో లబ్ది పొందని గ్రామం లేదని, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసుదన్‌రెడ్డి, మాజీ జెడ్‌పీటీసీ మాతృనాయక్, మండల నాయకులు సామచిన వెంకటరెడ్డి, సర్పంచులు, మామిడి అనిత వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరావు, ఎస్‌యుఐ కోదాడ నియోజకవర్గ అద్యక్షులు గుండాల నవీన్‌యాదవ్, ఉపసర్పంచ్ బాలకృష్ణగౌడ్, సోషల్ మీడియా మండల అద్యక్షులు అర్వపల్లి గణేష్, మండల యూత్ కాంగ్రెస్ అద్యక్షులు వెలుగు వీరన్న, తండు సంజీవ, ఎంపీటీసీలు, గ్రామశాఖ అద్యక్షులు అశోక్‌రెడ్డి, కొండూరి సత్యం, నూకల అజిత్‌రెడ్డి, ఎన్ఎస్‌యుఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆడపాటల నడుమ వైభవోపేతంగా బతుకమ్మ సంబురాలు



మోత్కూరు, ప్రభాతవార్త :

మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో తుంగతుర్తి ఎమ్మెల్యే గాధరి కిషోర్‌కుమార్ సతీమణి కమల ఆధ్వర్యంలో రంగురంగుల పూలతో తెలంగాణ సాంప్రదాయ బద్ధంగా బతుకమ్మను పేర్చి మున్సిపల్ కేంద్రంలో మహిళలతో కలిసి బతుకమ్మను ఘనంగా ఆడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రమ్మ, ఎంపీపీ రచ్చ కల్పన లక్ష్మీనరసింహారెడ్డి, జడ్పీటీసీ కోరిపెల్లి శారద సంతోష్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యురాలు దబ్బేటి శైలజ, మున్సిపల్ కౌన్సిలర్ గుర్రం కవిత, కో.ఆప్షన్ సభ్యురాలు ఆనందమ్మ, బీఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షుడు మల్లం అనిత, కట్ట ఇంద్రాజ్యోతి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సతీమణి మరియు కమలమ్మ, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

## ఎంగిలపూల బతుకమ్మతో పండుగ ఆరంభం



రాజాపేట ప్రభాతవార్త:

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయంలో భాగంగా అతి ముఖ్యమైన బతుకమ్మ పండుగ శనివారం ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైంది. పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులు తంగేడు, గునుగు, ముత్యాల పూలు, ఇతర అందుబాటులోని పూలను సేకరించి బతుకమ్మను అందంగా పేర్చి ప్రధాన కూడల్లలో, దేవాలయాల ముందు సామూహికంగా బతుకమ్మలను ఏర్పాటు చేసి మహిళలు పాటలు పాడుతూ, ఆటలు ఆడుతూ, ఎంగిలిపూల బతుకమ్మను జరుపుకున్నారు. కొత్త బట్టలు ధరించిన మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాజాపేటకు చెందిన తెలంగాణ రాష్ట్ర జాగృతి ఉపాధ్యక్షురాలు మంచాల వరలక్ష్మి, శ్రీనివాసులు పండుగలో పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.

## మండల వాసికి డాక్టరేట్ ప్రధానం

వలిగొండ, ప్రభాతవార్త :



మండలంలోని నాగారం గ్రామానికి చెందిన కట్ట శేఖర్ ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందారు. ఉస్మానియా యూనివర్సిటీలో సంస్కృత సబ్జెక్టులో చేసిన పరిశోధనకు గాను డాక్టర్ ముక్తా వాణి మార్గదర్శకంలో డాక్టరేట్ పట్టాను అందజేశారు. కట్ట శేఖర్ 2023 నుండి ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థి నాయకుడిగా సమస్యలపై పోరాటం చేశారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి జేఏసీ నాయకుడుగా కీలకపాత్ర పోషించారు. డిగ్రీ ప్రైవేట్ లెక్చరర్స్ కమిటీ రాష్ట్ర అధ్యఓడుగా ప్రైవేటు లెక్చరర్స్ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేశారు. డాక్టరేట్ పట్టా పొందడంతో అతని కుటుంబ సభ్యులు, స్నేహితులు, మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అతనికి అభినందనలు తెలిపారు.

## భక్తుల మన్ననలు పొందుతున్న హోంగార్డ్ భాస్కర్

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి దర్శనార్థమై చిత్తూరు నుండి వచ్చినటువంటి భక్తుడు కొండపైన గల ప్రసాదం కౌటర్ ముందు భాగములో మనీ పర్స్ మర్చిపోవడం జరిగింది. అట్టి మనీ పర్స్‌లో సెల్‌ఫోన్, వెండి పట్టీలు, ఏటీఏం కార్డ్స్ ఉన్నాయి. మనీ పర్స్ మర్చిపోయిన భక్తుడి వివరాలు తెలుసుకుని హోంగార్డ్ భాస్కర్ మనీ పర్స్ సెల్ ఫోన్, వెండి పట్టీలు ఆ భక్తుడికి అప్పగించారు. ఈ సందర్భంగా ఆ భక్తుడు హోంగార్డ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.






## ఎంగిలి పువ్వు బతుకమ్మతో ప్రారంభమైన వేడుకలు

పెన్‌పహాడ్, అక్టోబర్ 14, ప్రభాతవార్త:



మహిళలకు ఎంతో ప్రీతికరమైన బతకమ్మ పండుగ వేడుకలు శనివారం ఎంగిలిపువ్వు బతుకమ్మతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మహిళలు మండల కేంద్రంతో పాటు వివిద గ్రామాల్లో బతుకమ్మలను తయారుచేసి భాజా భజంత్రీల నడుమ చెరువు కట్టల వద్దకు చేరుకుని పురోహితుల చేత గైరమ్మ పూజలు నిర్వహించి ఒక్కొక్క పువ్వేసి చందమామ.. ఒక్క జాము అయే చందమామ.. అంటూ చప్పట్ల ద్వారా భక్తిశ్రద్ధలతో పాటలను పాడి చూపరులను అలకరించారు. అనంతరం చెరువుల్లో కుంటల్లో కాలువలలో బతుకమ్మను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది బిక్షం, జెడ్‌పీటీసీ మామిడి అనిత అంజయ్య, ఆయా గ్రామల సర్పంచులు భైరెడ్డిశ్రీనివాస్‌రెడ్డి, బిట్టు నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, దారవత్ శాలిబాయ్, బిక్షం నాయక్, రేచల్ నాగేందర్, బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు వనమ్మ, మంజుల మాదవి, మనెమ్మ, శోభ, స్వర్ణ, నాగమణి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రేస్ పార్టీతోనే యువతకు ఉపాది సాద్యం

రామన్నపేట, అక్టోబరు14 ప్రభాతవార్త

నిరుద్యోగ యువతకు ఉపాది కావాలంటే కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రావాల్సిందేనని నకిరెకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం స్పష్టం చేశారు. కాంగ్రేస్ నాయకులు పూస బాలకిషన్ 49వ జన్మదనోత్సవ వేడుకల్లో శనివారం ఆయన పాల్గొన్నారు అనంతరం జరిగిన సమావేశంలో వీరేశం మాట్లాడుతూ 45రోజుల్లోనే ఎన్నికలు ఉన్నాయని చేయి గర్తును ప్రతీ గడపకు తీసుకెళ్ళాలని, ఈ నెల 16నుండి ప్రతీ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించనున్నట్లు కార్యకర్తలకు వివరించారు. వారు ఉండేది 45రోజులు మాత్రమేనని అధికారులకు విజప్తి చేస్తున్నట్లు, తాము రూల్స్ ఎక్కడా బ్రేక్ చేయబోమని రూల్ మేక్ చేస్తామన్నారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, స్వేఛ్ఛగా జీవించాలంటే కాంగ్రేస్ హయాంలోనే ఉంటుందని తెలిపారు. తను అనుకుంటే ఎంత దూరమైనా వెళ్ళే మొండి మనిషి బాలకిషన్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను అయోమయానికి గురిచేయొద్దు

రామన్నపేట, అక్టోబరు14 ప్రభాతవార్త

కాంగ్రేస్ పార్టీలో ఉంటూ మొదటినుండి కష్టపడిన వారిని పార్టీ అధిష్టానం గుర్తించాలని పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ దైద రవీందర్ కోరారు. మండలంలోని దుబ్బాక గ్రామంలో పార్టీ ముఖ్యనాయకులతో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీలోకి కొత్త వారిని తీసుకువచ్చి పార్టీ టికెట్ ఇస్తామని చెప్తుండటంతో మొదటి నుండి జెండా మోసిన నాయకులు కార్యకర్తలు అభద్రతాభావానికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పార్టీకి చేసిన సేవలే అధిష్టానం గుర్తించి నమ్మకం తమకు ఉందని పాత కాంగ్రేస్ నాయకులు, కార్యకర్తల సహనంతో ఉండాలన్నారు. ఈ సమావేశంలో గార్లపాటి రవీందర్‌రెడ్డి, గుండాల నర్సింహ, గుండాల సతీష్, గుండాల యాదయ్య, శెట్టి శేఖర్, గుండాల వెంకన్న, పుట్టల స్వామి, ఎటెల్లి కృష్ణ, గట్టు నరెందర్, కంభాలపల్లి శాంతికుమార్, గట్టు బాలు, గుండాల మోహన్‌బాబు, గుండాల శివ, గట్టు శివకుమార్, మామిడి నవీన్, గ్యార వినయ్, ఇంజమూరి శేఖర్, తోట సాయి తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో ఎక్కడా లేని విధంగా ఆలేరులో ప్రజా దర్బార్



**తుర్కపల్లి ప్రభాతవార్త:**

దేశంలో ఎక్కడలేని విధంగా ప్రజాసమస్యలను పరిష్కరించడం కోసం ప్రజా దర్బార్‌ను ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే గొంగిడా సునీత మహేందర్ రెడ్డి అని బిఆర్ఎస్ పార్టీ యువనాయకులు గట్టు తేజస్వీ నిఖిల్ అన్నారు. తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆలేరు నియోజకవర్గ ప్రజలు తమ సమస్య తీరుతుందో తెలియక ప్రజలు ఉబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని ప్రజల సమస్యలను తీర్చడానికి ప్రతి శనివారం ఉదయం 10గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అని ఆయన అన్నారు. ప్రతి మారుమూల గ్రామానికి నేడు రోడ్లను తెచ్చిన ఘనత గొంగిడి సునీత మహేందర్‌రెడ్డిదే అని అన్నారు. మహేంద్ర యువసేన ఆధ్వర్యంలో యువత చెడుదారులు పట్టకుండా క్రీడా పోటీలు నిర్వహిస్తూ యువతను ఉత్తేజపరిచిన ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అని తెలిపారు. ఉద్యోగ నోటిఫికేషన్లు వస్తే ప్రత్యేక కోచింగ్ చింతలను ఏర్పాటు చేసి శిక్షణ ఇప్పించారని తెలిపారు. వేలాది మంది యువకులకు ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌లను ఇప్పించారని పేర్కొన్నారు. అంతేగాక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబానికి చేరవేసిన ఘనత గొంగి సునీత మహేందర్‌రెడ్డి అని తెలిపారు. మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకొని ఆలేరును మరింత అభివృద్ధి చేయాలని కోరారు. మాదాపూర్ ఉపసర్పంచ్ సీతరాజు యాదవ్, ఆలేరు నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు క్రాంతి, లక్ష్మణ్, సోషల్ మీడియా కన్వీనర్ జూకంటి శ్రీకాంత్, రాసాల ఐలేష్, మాదాపూర్ బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ ఎరుకల శ్రీకాంత్ రాజు, భాస్కర్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 29న సీఎం కేసీఆర్ తుంగతుర్తి సమర శంఖారావం సభ

## నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి బీఆర్ఎస్ గెలిపించాలి



**మోత్కూర్ ప్రభాతవార్త:**

మోత్కూర్ పట్టణంలోని మధుర మీనాక్షి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) పార్టీ మోత్కూరు మున్సిపాలిటీ, మోత్కూర్, అడ్డగూడూర్ మండలాల బూత్ ఇన్చార్జిల సన్నాక సమావేశంలో తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ కోటి రెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాబోయే అసెంబ్లీ సాధారణ ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతీ ఒక్క ఓటరుకు తెలియజేసి, ముఖ్యంగా గ్రామగ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి, ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి, ముఖ్యంగా గ్రామాల్లో చేసిన అభివృద్ధి గురించి ఓటర్లతో చర్చించి మళ్లీ తుంగతుర్తి గడ్డపై అత్యధిక మెజార్టీతో గులాబీ జెండా ఎగురవేసి ముఖ్యమంత్రికి కానుకగా ఇవ్వాలన్నారు. ఈనెల 29న తిరుమలగిరి పట్టణంలో సీఎం కేసీఆర్ తుంగతుర్తి సమర శంఖారావం సభకు మోత్కూరు, మోత్కూరు మున్సిపాలిటీ, అడ్డగూడూరు మండలాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు.

# చల్లూరులో కాంగ్రెస్ గ్రామ శాఖ అనుబంధ శాఖల ఏర్పాటు



**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండలం చల్లూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అనుబంధ కమిటీలు శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ గ్రామ శాఖ అధ్యక్షులుగా బింగి కరుణాకర్, ఉపాధ్యక్షులుగా గుంటి కరుణాకర్, కొండపాక మధు, ఎండి.బాబా, ప్రధాన కార్యదర్శిగా బొంత ప్రవీణ్, సహాయ కార్యదర్శిగా గుజ్జుక ఉపేందర్, కోశాధికారిగా పోతురాజు ఎల్లయ్య, కార్యవర్గ సభ్యులుగా గ్యార రాములు, గుంటి యాదగిరి, గుంటి శేఖర్, బొంతరాజు, వర్కల శ్రీనివాస్, పోతరాజు మల్లేశం, బతోజు రవిచారి, జంగిల్ అనుక్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూత్ కమిటీ అధ్యక్షులుగా నంగునూరు మనీ గౌడ్, ఉపాధ్యక్షులుగా బడే శివ, మీస కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా సట్ట శ్రీకాంత్, సహాయ కార్యదర్శిగా పల్లెపాటి నవీన్, కోశాధికారిగా సార్ల దశరథ, కార్యవర్గ సభ్యులుగా ఎస్‌కే.కబీర్, ఎండి.గౌస్, మాటూరి నవీన్, ఉచ్చంతల గణేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్ఎస్‌యుఐ కమిటీ అధ్యక్షులుగా బడే రేవంత్, ఉపాధ్యక్షులు వర్కల కార్తీక్, పల్లెపాటి మోహన్, ప్రధాన కార్యదర్శిగా గంగు రాజశేఖర్‌రెడ్డి, సహాయ కార్యదర్శిగా వడి అనిల్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోషల్ మీడియా కమిటీ కన్వీనర్‌గా పల్లెపాటీ ప్రవీణ్, కోకన్వీనర్‌లుగా కోట భాను, సిదారపు భరత్, నెంబర్స్‌గా గుమ్ముల బాలరాజు, మన్నె ఉపేందర్, బడే లాల్‌కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఓబిసి సెల్ గ్రామ కమిటీ అధ్యక్షులుగా నంగునూరు నరేష్, ఉపాధ్యక్షులుగా మీసా రాములు, ప్రధాన కార్యదర్శిగా గుమ్ముల నాగేందర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మైనార్టీ సెల్ గ్రామ కమిటీ అధ్యక్షులుగా ఎండి.సైదులు, ఉపాధ్యక్షులుగా ఎండి.బాబా, ప్రధాన కార్యదర్శిగా ఎండి.షరీఫ్, కోశాధికారిగా ఎస్‌కే.కాసిం, కార్యవర్గ సభ్యులుగా ఎండి.సైదులులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీర్ల యువసేన గ్రామ కమిటీ అధ్యక్షులుగా చాడ బంగారు, ఉపాధ్యక్షులుగా గుంటి నవీన్, బొంత అనిల్‌కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ రాజాపేట మండల అధ్యక్షులు బొంత సుధాకర్, మాజీ సర్పంచ్ బడే ఎల్లయ్య, మాజీ ఉపసర్పంచ్ బాలు గౌడ్, వార్డు మెంబర్లు గుంటి బిక్షపతి, బండపల్లి రఘు, భీమగాని వెంకటేష్, కోట ఎల్లయ్య, ఎస్‌కే.కాసిం, మాజీ వార్డు మెంబర్లు మునిగడప కనకయ్య, గుంటి భగవంతు, మిల్క్ సెంటర్ చైర్మన్ ఉచ్చంతల భూపాల్, బడే నర్సింగరావు, శాగ నవీన్, దిడ్డిగా రమేష్, సిధరపు మహేందర్, కొంగరి కరుణాకర్, మీసా కరుణాకర్, సార్ల రాములు, వల్లూరి స్వామి, చిక్కుడు స్వామి, గుమ్ముల ప్రభాకర్, బొంత చంద్రయ్య, మాదగాని యాదగిరి, బొంత శ్రీరాములు, గణపురం తుకారం, గ్రామ పెద్దలు, యువకులు, పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు



**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:**

మండల కేంద్రం వీర్ల చెరువు బతుకమ్మ ఘాట్ వద్ద ఘనంగా ప్రారంభ అయిన ఎంగిలి బతుకమ్మ సంబరాలు, భారీ బతుకమ్మలతో హాజరు అయిన గ్రామ ఆడపడుచులకు, ప్రజా ప్రతినిధులు స్థానిక సర్పంచ్ జన్నాయికోడే నగేష్, ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, ఉపసర్పంచ్ దొంతరబోయిన నవ్య భాస్కర్, మాజీ సర్పంచ్ యాస లక్ష్మారెడ్డి, స్థానిక అఖిల పక్ష నాయకులు, యువజన సభ్యులు పాల్గొన్నారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త

# కొత్తజాలలో మహేంద్ర యువసేన గ్రామ కమిటీ

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండలం కొత్తజాలలో మహేంద్ర యువసేన గ్రామ కమిటీ మహేంద్ర యువసేన మండల అధ్యక్షుడు బిల్లకుదురు రాజు గ్రామ శాఖ అధ్యక్షులు మహిపాల్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేశారు ఇందులో భాగంగా అధ్యక్షులు మహిపాల్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా అధ్యక్షులుగా ఠాగూర్ ధనరాజ్ సింగ్, ఉపాధ్యక్షులుగా దాచారం విష్ణువర్ధన్ రెడ్డి, సెక్రటరీ జనరల్‌గా లింగాల శ్రీనివాస్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా దాచారం సందీప్ రెడ్డి, కోశాధికారిగా కాకల యాదగిరిలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఠాగూర్ ధర్మేందర్ సింగ్, సోషల్ మీడియా మండల కన్వీనర్ గంధమల్ల సురేష్, మహేంద్ర యువసేన పట్టణ అధ్యక్షుడు సిరపంగ మహేష్, బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# చల్లూరులో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో శనివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులే పంపిణీ చేశారు. లబ్ధి దారులు యెషబోయిన మల్లేశం రూ.60వేలు, గుంటి వెంకటేశం రూ.27వేల 5వందలు చెక్కులు అందుకున్నారు. ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఇప్పించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అర్కలగాల్ రెడ్డి, మాటూరి రాజయ్య, సామల రమేష్, గుంటి కృష్ణ, మాటూరి వెంకటేశం, మీస బాలమల్లయ్య, గణపురం మార్కేండేయులు, అర్కల బుచ్చిరెడ్డి, గంగు పాపిరెడ్డి, రంగురాజిరెడ్డి, గుంటి నర్సింహులు, కూతురు నర్సయ్య, ముత్యాల తిరుపతి, కిసరి సత్యయ్య, బొంత సుధాకర్, ఉచ్చంతల నాగరాజు, షాడ స్వామి, సొట్ట ప్రశాంత్, బండపల్లి మధు, ఆముదాల అజయ్, కొండపాక లక్ష్మిపతి, గుమ్ముల మహేష్, మాటూరి వివేకానంద, చెట్కూరి భాను, ఆముదల విజయ్, గంధమల్ల వెంకటేశం, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో దుర్గామాత విగ్రహం ఏర్పాటు

**రాజాపేట ప్రభాతవార్త:**



శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రాజాపేట మండల కేంద్రంలో ఆదివారం దుర్గామాత విగ్రహం ఏర్పాటు రాజాపేట ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో చేస్తున్నారు. హైదరాబాదులో ప్రత్యేక ఆకర్షణీయమైన అమ్మవారి విగ్రహాన్ని శనివారం దాత దాచేపల్లి శ్రీనివాసులు కొనుగోలు చేసి రాజపేటకు తరిలించారు. ఇప్పటికే మండపం అందంగా ఏర్పాటు చేశారు తొమ్మిది రోజులపాటు భక్తులచే పూజలు అందుకొనున్న దుర్గామాత దసరా పండుగ తర్వాత రోజు నిమజ్జనం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# ఆరు గ్యారంటీలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 14 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని నేరేడుచర్ల మండల, పట్టణ అధ్యక్షులు కొనతం చిన వెంకటరెడ్డి, నూకల సందీప్‌రెడ్డిలు అన్నారు. నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని చింతబండ కాలనీకి చెందిన 5గురు యువకులు శనివారం కాంగ్రెస్ పార్టీలోచేరగా వారిని కండువా కప్పి ఆహ్వానించిన సందర్భంగా మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాం గ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీలో చేరినవారు చింతలచెరువు కృష్ణ, బారీ వేణు, ఎస్‌కె.బబ్లు, దాసరి సందీప్, చందులు చేరగా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు బచ్చలకూరి ప్రకాశ్, రణపంగు నాగయ్య, కొణతం రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జంగిలి వెంకటేశ్వర్లు, బ్లాక్ వర్కింగ్



ప్రెసిడెంట్ రమావత్ పాండు నాయక్, రామకృష్ణ, మెండె జాను, బూత్ ఇంచార్జ్ కొప్పుల శ్రీను, మహిళ నాయకురాళ్లు పున్నమ్మ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.




## నాటిన ప్రతి మొక్కను బ్రతికించండి

నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 14 ప్రభాతవార్త




ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారంలో నాటిన ప్రతి మొక్కకు నీరు పోసి బతికించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక రిపై ఉందని తహసిల్దార్ సైదులు, మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు అన్నారు. నీరు పోసి మొక్కను బతికించండి...ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి అంటూ శనివారం నేరేడుచర్ల మున్సిపాల్టీ నుంచి ప్రధాన కూడలి వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ మొక్కలను పెంచడంతోపాటు రానున న్న ఎన్నికల్లో ప్రతి ఒక రు ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అశోక్‌రెడ్డి, మున్సిపాల్టీ మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ నీటి విడుదల తేదిని పొడగించాలి

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 14 ప్రభాతవార్త

ముక్త్యాల బ్రాంచ్ కాలువకు నీటి విడుదల సామర్థ్యం పెంచాలని అదేవిధంగా నీటి విడుదల తేదిని కూడా పొడగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నాగారపు పాండు అన్నారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పట్టణ కమిటి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముక్త్యాలబ్రాంచ్ చివరి భూములకు నీరు అందేవిధంగా ఎన్ఎస్‌పి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం ముక్త్యాల బ్రాంచ్‌కు 1000 క్యూసెక్కుల నీటిని మాత్రమే విడుదల చేస్తుండటంతో హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని ఇతర గ్రామాలకు పూర్తిస్థాయి సాగు నీరు అందడం లేదని, వెంటనే పూర్తి స్థాయిలో అనగా 1700 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 17, 18 తేదీల్లో సూర్యాపేటలో జరిగే పార్టీ జిల్లా స్థాయి శిక్షణ తరగతులలో పాల్గొని



విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, వట్టెపు సైదులు, పోసనబోయిన హుస్సేన్, ఇందిరాల త్రివేణి, శీలం శ్రీను, జక్కుల వెంకటేశ్వర్లు, చిన్నం వీరమల్లు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# రూ.1.20 లక్షల పట్టివేత

నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 14 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి చౌరస్తా వద్ద నేరేడుచర్ల ఎస్ఐ పి.పరమేష్ సిబ్బందితో కలసి వాహన తనిఖీ చేస్తుండగా మండలంలోని కేతిరెడ్డిగూడెంకుచెందిన బొల్లం వీరయ్య డ్రైవర్ అశోక్ లే లాండ్ ట్రాలీ వాహనంలో రూ.1,20,000లు తరలిస్తుండగా పట్టుకొని స్వాధీనం చేసుకొని సరైన పత్రాలు, ఆధారాలు చూపించకపోవడంతో ఆర్డీవోకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు.

# రూ.2.84లక్షల నగదు స్వాధీనం

పెద్దవూర, అక్టోబర్ 14 ప్రభాతవార్త:



మండలంలో ఎలక్షన్ డ్యూటీలో భాగంగా ఎస్ఐ రమేష్ సిబ్బందితో కలిసి శనివారం తనిఖీ డ్యూటీ నిర్వహించారు. ఈ తనిఖీలో నలుగురు వ్యక్తుల నుండి ఎటువంతి పత్రాలు లేని నగదు రూ.2,84,000లను సీజ్ చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. వీరి వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## కాకతీయ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 14 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలోని కాకతీయ పాఠశాలలో దసరా ఉత్సవాల్లో భాగంగా మొదటిరోజు చేసే ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను ఘనంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు నిర్వహించారు. ఈ సందర్భంగా కాకతీయ పాఠశాల చైర్మన్ కాకి శ్రీధర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాం ప్రదాయాల్లో బతుకమ్మ పండుగకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందన్నారు. రంగు రంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి తెలంగాణ మహిళలు బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు బతుకమ్మలను పేర్చి బతుకమ్మ గీతా లు ఆలపించి కొద్దిసేపు బతుకమ్మ నృత్యాలు నిర్వహించారు.

## పేదలకు సేవ చేయడమే వాసవి సేన లక్ష్యం

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 14 ప్రభాతవార్త

పేదలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరు ముందుకు రావాలని 4వ వార్డ్ కౌన్సిలర్ ఒరుగంటి నాగేశ్వరరావు అన్నారు. శనివారం హుజూర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన వాసవి సేన సమితి అధ్యక్షులు ముక్కా పృధ్వీకుమార్ ఆర్థిక సహాయం ద్వారా వజ్రపు శ్వేత అనే పేద మహిళకు స్వయం ఉపాధికోసం రూ. 7 వేల విలువ గల కుట్టు మిషన్‌ను ఆయన అందజేశారు. ఈ కార్య క్రమంలో వాసవి సేన కమిటి సభ్యులు తమ్మన సుజాత, ముక్కా రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధులకు చీరలు, నిత్యావసర సరుకులు పంపిణీ

నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 14 ప్రభాతవార్త



నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మున్సిపాల్టీ కార్యాలయం సమీపంలో సావిత్రమ్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలోని వృద్ధులకు శనివారంచీరలు, నిత్యావసర సరుకులు, కూరగాయలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ వృద్ధులకు, అనాధలకు సేవలు అందించడం గర్వంగా ఉందని, లయన్స్ క్లబ్ ప్రపంచవ్యాప్తంగా ఇలాంటి అనాధలకు సేవలు విరివిగా అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి జిలకర రామస్వామి, జోన్ చైర్మన్ ఎడవెల్లి సత్యనారాయణరెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు, మాజీ అధ్యక్షులు పోరెడ్డి శ్రీరాంరెడ్డి, సుంకర క్రాంతికుమార్, కందిబండ శ్రీనివాస్, క్లబ్ సభ్యులు జి.సత్యనారాయణ, కె.సూర్యనారాయణరెడ్డి, కె.రంగారెడ్డి, ఎం.రవీందర్‌రెడ్డి, జి.రంగారెడ్డి, ఎస్‌కె.యూసఫ్, విశ్వనాద్, ఆర్.విజయ్‌కుమార్, వల్లంశెట్ల రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా బతుకమ్మ పండుగ

నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 14 ప్రభాతవార్త



నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో శనివారం రాత్రి బతుకమ్మ పండుగను మహిళలు అత్యంత వైభవంగా తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు అనుగుణంగా ఎంగిలిపూల బతుకమ్మను జరుపుకున్నారు. స్థానిక శ్రీవిజయదుర్గ ఆలయం, అన్నపూర్ణ విశ్వేశ్వరాలయంలో మహిళలు తంగెడు, బంతి, చామంతి, జిల్లేడు, గునుగు తదితర పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను గృహాల నుంచి తెచ్చి ఒకచోట చేర్చి బతుకమ్మల చుట్టూ లయబద్ధంగా తిరుగుతు బ తుకమ్మ...బతుకమ్మ ఉయ్యాలో పాడుకుంటూ చప్పట్లు కొడుతూ, పాటలు పాడుతూ బతుకమ్మ పండుగను జరుపుకొని అనంతరం సాగర్ కాలువలో నిమజ్జనం చేశారు. ఆలయాల వద్ద కావలసిన ఏరాట్లను ఆలయ కమిటి చైర్మను కొణతం ఆదిరెడ్డి, రాచకొండ రామకోటేశ్వరరావు, కమిటి సభ్యులు నాగండ్ల శ్రీధర్, కొణతం చినవెంకటరెడ్డి, కొణతం కృష్ణారెడ్డి, కె.సూరిబాబు, కట్ట గణేష్, ఆరె కృష్ణారెడ్డి, కిశోర్, రాము, హరి తదితరులు పర్యవేక్షించారు.

# బతుకమ్మ వేడుకలు ప్రారంభం

## రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చిన మహిళలు

## ఆకర్షణీయంగా నిలిచిన బతుకమ్మలు

ప్రభాతవార్త సూర్యాపేట

తెలంగాణ సాంస్కృృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ. తెలంగాణ అస్థిత్వం బతుకమ్మలోనే ఉంది. తెలంగాణ గడ్డపై బతుకమ్మ వేడుకలను దశాబ్దాలుగా జరుపుకుంటున్నారు. ఈ పండుగ జరుపుకోవడానికి ఎన్నో కథలు ప్రచారంలో ఉన్నాయి. ప్రతి సంవత్సరం శీతాకాలం తొలిరోజుల్లో బతుకమ్మ పండుగ వస్తుంది. ఆశ్వయుజ మాసం అమావాస్య రోజున ఎంగిలి పువ్వుతో ప్రారంభమయ్యే బతుకమ్మ సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది. తొమ్మిది రోజుల పాటు నిర్వహించే ఈ పండుగను తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర పండుగగా జరుపుకుంటారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా శనివారం బతుకమ్మ పండుగ వేడుకలు ఆనందోత్సాహాలతో మహిళలు జరుపుకున్నారు. రంగురంగుల పూలతో నిలువెత్తు బతుకమ్మలను పేర్చి ప్రధాన కూడళ్లలో ఒక చోట పెట్టి చప్పట్లు కొడుతూ పాటలు పాడుతూ వేడుకలను జరుపుకున్నారు. ఈ వేడుకలు అంబరాన్నంటాయి. దసరా సెలవులు ప్రకటించడంతో బాలికలు కూడా పెద్ద ఎత్తున వేడుకల్లో పాల్గొన్నారు. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రిభువనగిరి జిల్లాల్లోని గ్రామాలు, పట్టణాలు బతుకమ్మ సంబురాలతో నిండిపోయాయి. ప్రధాన వీధుల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఆలయాలు మహిళలతో కిక్కిరిసి పోయాయి. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. తంగెడు, గులాబి, చామంతి, మల్లె, మందార, బంతి తదితర పూలతో బతుకమ్మలను పేర్చారు. ఈ సంవత్సరం ఆశించిన వర్షాలు కురవకపోవడంతో పూలు కూడా పెద్దగా పూయలేదు. దీంతో మహిళలు పూల కోసం ఇబ్బందులు పడాల్సినపరిస్థితి నెలకొంది. కిలో బంతిపూలు రూ.100 ధర పలుకుతుంది. అయినప్పటికీ బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో మహిళలు పూలను కొనుగోలు చేసుకొని బతుకమ్మలను పేర్చారు. తంగెడుపువ్వు కూడా సరిగా దొరక్కపోవడంతో ఉన్న పూలతోనే సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. అయినప్పటికీ తెలంగాణ సాంప్రదాయం సాంస్కృృతి ఉట్టిపడే విధంగా బతుకమ్మలను పేర్చి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు ప్రకృతి సౌందర్యాన్ని అద్భుతమైన



రంగురంగుల పూలతో కీర్తిస్తూ బతుకమ్మ పండుగను జరుపుకున్నారు. బతుకమ్మపండుగ సాంప్రదాయం ఏ విధంగా మొదలైందో చెప్పుకునేందుకు పలు కథలు ప్రచారంలో ఉన్నాయి. నవాబులు, భూస్వాములు పెత్తందార్లతో నలిగి పోతున్న తెలంగాణ గ్రామీణ సమాజంలో మహిళలు బతుకులు దుర్భరంగా ఉండేవి. నవాబులు, భూస్వాములు. పెత్తందార్ల అకృత్యాలకు నలిగిపోయిన వారు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్న వారిని తలుచుకుంటూ తోటి మహిళలు బాధపడ్డారు. వారికి ప్రతీకగా పూలను పేర్చి బతుక వమ్మ, బతుకమ్మ అంటూ దీవిస్తూ పాటలు పాడేవారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో…పాట వెనుక ఉన్న మర్మం ఇదేనని మహిళలు అంటున్నారు. తెలంగాణ ఉద్యమంలో కూడా బతుకమ్మ పాత్ర ఎంతో ప్రాముఖ్యతను సంతరించకుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత బతుకమ్మ సంబురాలు ఖండంతారాలకు చేరాయి. తొమ్మిది రోజుల పాటు నిర్వహించే ఈ వేడుకలు మొదటి రోజు ఎంగిలిపువ్వుతో ప్రారంభమవుతాయి. రెండవ రోజు అటుకుల బతుకమ్మ, మూడవ రోజు ముద్దపప్పు బతుకమ్మ, నాల్గవ రోజు నానె బియ్యం బతుకమ్మ, ఐదవ రోజు అట్ల బతుకమ్మ, ఆరవ రోజుల అలిగిన బతుకమ్మ, ఏడవ రోజు ఏపకాయ బతుకమ్మ, ఎనిమిదవ రోజు వెన్నెముద్దల బతుకమ్మ, తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మ వేడుకలు జరుపుకుంటారు. ప్రతి రోజుఅమ్మవారికి నైవేద్యం సమర్పిస్తారు. బతుకమ్మలను ఒక చోట పెట్టి చప్పట్లు కొడుతూ పాటలు పాడుతూ వేడుకలు పూర్తవ్వగానే బతుకమ్మలను చెరువుల్లో నిమజ్జనం చేస్తారు. ఏ రోజు పూలను ఆ రోజు తీసుకొచ్చి బతుకమ్మలను పేర్చి తొమ్మిది రోజులు ఆనందోత్సహాలతో వేడుకలను జరుపుకుంటారు. కాగా సూర్యాపేటలో రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి నివాసంలో బతుకమ్మ సంబురాలు జరిగాయి. మహిళలతో కలిసి మంత్రి బతుకమ్మలను పేర్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ప్రకృతిని ఆరాధించే ఏకైక జాతి తెలంగాణ అన్నారు. తెలంగాన సాంస్కృృతిని విశ్వవ్యాప్తం చేసింది బతుకమ్మ పండుగ అన్నారు. మధ్యలో నిరాధారణకు గురైన బతుకమ్మ పండుగను ఇంటింటికి చేర్చిన ఘనత తెలంగాణ ఉద్యమానిదేనన్నారు. ఆడపిల్లలను బతుక అమ్మ అని మనసారా ఆశీర్వదించే పండుగ అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రజలను ఏకం చేయడంలో బతుకమ్మ పండుగ ప్రముఖ పాత్ర వహించిందన్నారు. రాష్ట్రంలో అత్యంత వైభవంగా నిర్వహించే బతుకమ్మ వేడుకలు సూర్యాపేట కూడా ప్రాముఖ్యతను సంతరించకుందన్నారు. పూల పండుగగా పేర్కొన్నారు. మానవులు ప్రకృతితో మమేకమయ్యే అత్యంత అద్భుతమైన పండుగగా బతుకమ్మ అన్నారు. మహిళలందరికీ మంత్రి జగదీష్‌రెడ్డి బతుకమ్మశుభాకాంక్షలు తెలిపారు. బతుకమ్మ ఆడడం పూర్తవ్వగానే మహిళలంతా బతుకమ్మలను చెర్వుల్లో నిమజ్జనం చేశారు.

# బతుకమ్మ వచ్చిందిఉయ్యాలో

మోటకొండూర్, అక్టోబర్ 14, ప్రభాతవార్త :

ఆశ్వయుజ మాసం మహాలయ అమావాస్య నుండి తొమ్మిది రోజుల పాటు జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ. పండుగ తొమ్మిది రోజులు ప్రతి వీధి, ప్రతి పల్లె, ప్రతి ఇల్లు ఎంతో సందడిగా మారిపోతుంది. ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై, సద్దుల బతుకమ్మతో ముగిసే ఈ పండుగ తెలంగాణ రాష్ట్ర పండుగగా మారి తెలంగాణలో ప్రతి ఆడబిడ్డలు అడుగుతో అడుగు కలుపుతూ పాటతో పరవశిస్తూ తొమ్మిది రోజుల సందడి చేస్తారు. మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ. ఈ బతుకమ్మకు నువ్వులు, బియ్యం పిండి, నూకలు అన్ని కలిపి నైవేధ్యంగా పెడతారు. సద్దుల బతుకమ్మ –చివరి రోజు పండుగ ఇది. మొదటి ఎనిమిది రోజుల పండుగ చేయకపోయినా ఈ చివరి రోజు మాత్రం తప్పకుండా జరుపుకుని తీరుతారు. ఈ రోజే దుర్గాష్టమి కూడా జరుపుకుంటారు. పెరుగన్నం, చింతపండు పులిహోరా, నిమ్మకాయ పులిహోరా, కొబ్బరి అన్నం, నువ్వుల అన్నం, ఇలా



అయ్యిదు రకాల నైవేధ్యం పెడతానేజ ఎంగిలి పూల బతుకమ్మ పండుగ సందర్భంగా మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో మహిళలు ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అందులో భాగంగా మండల కేంద్రంలోని రాజీవ్‌నగర్ కాలనీలోని మహిళలు తీరొక్క పువ్వులతో బతుకమ్మలను పేర్చి కోలాటాలతో నృత్యాలతో తెలంగాణ సాంప్రదాయ బద్దంగా ఎంగిలిపూల బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అందులో పిల్లల ఆటలు ఆకర్షణీయంగా నిలిచాయి.

# తుర్కపల్లి మండలం నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం నాగాయపల్లి తండాకు చెందిన 150 మంది కార్యకర్తలు శనివారం డిసిసి అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, ఆలేరు నియోజకవర్గంలో భారీ మెజార్టీతో గెలవబోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్, జిల్లా జనరల్ సెక్రెటరీ కొమ్మిరిశెట్టి నరసింహులు, తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్ యాదవ్, ధనావత్ మోహన్ బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా బతుకమ్మ సంబరాలు

పెన్‌పహాడ్, అక్టోబర్ 14, ప్రభాతవార్త:



మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ఎంగిలి పువ్వు బతుకమ్మ సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పెటింది పేరు అని అనంతారం గ్రామ సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ మామిడి రేవతి పరందాములు ఆధ్వర్యంలో మహిళ పట్ల సీఎం కేసీఆర్ ఉన్న ఆధారభిమానం ఇది చక్కటి ఉదాహరణ అన్నారు. బతుకమ్మను గునుగు పువ్వుతో పాటు వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి గౌరమ్మను తయారుచేశారు. చిన్నపెద్ద తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం సమీప వాగులో నిమజ్జనం చేశారు.

# ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలు

ఆలేరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త:



ఆలేరు మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు బహదూర్‌పేటలో ఘనంగా ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం రోజున స్థానిక కృష్ణారెడ్డి నగర్‌లో బతుకమ్మను గునుగు పువ్వుతో పాటు వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి గౌరమ్మను తయారుచేశారు. చిన్నపెద్ద తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం సమీప వాగులో నిమజ్జనం చేశారు.

# మొక్కలు నాటి సంరక్షించాలి

మోతె, అక్టోబర్ 14, ప్రభాతవార్త:




మొక్కలు నాటి ప్రతి ఒక్కరు వాటిని సంరక్షించాలని తాసిల్దార్ ప్రకాష్‌రావు తెలిపారు. మొక్కలను రక్షించే వారోత్సవాలలో భాగంగా శనివారం మండల కేంద్రంలో అధికారులు ర్యాలీ నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కుకి చాలా ప్రాముఖ్యత ఉంటుందని, ప్రతి ఒక్కరూ ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటాచారి, ఎంపీఈఓ హరిసింగ్‌నాయక్, ఏపీఓ మహేష్, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# యూత్ డిక్లరేషన్‌ను గడప గడపకు తీసుకుని వెళ్లాలి

**వేములపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త:**



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రకటించిన యూత్ డిక్లరేషన్‌ను గడప గడపకు తీసుకుని వెళ్లి తెలంగాణ అసెంబ్లీ ఎని ్నకల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపి ంచాలని మిర్యాలగూడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్, నేషనల కోఆరి ్డనేటర్ దాసరి రవి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ షేక్ అజార్‌లు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కారా ్యలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి కాంతారెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రవేశపెట్టిన యూత్ డిక్లరేషన్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మండల వ్యాప్తంగా గడప గడపకు తిరిగి బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వా లు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేసే వృద్ధులకు, వితంతువులకు రూ.4వేల పెన్షన్, రూ.500 మహిళలకు ఉచిత గ్యాస్, ప్రతి మహిళలకు నెలకు రూ.2500, ఏకకాలంలో రెండు లక్షల ఉద్యోగాలు, రాజీవ్ విద్యా మిషన్, ఫ్రీకోచింగ్ రైతులకు రెండు లక్షల రుణమాఫీ, కౌలు రైతులకు రూ.12వేలు, బోనస్ రూ.500లు, కూలీలకు సంవత్సరానికి రూ.12వేల నగదు తదితర పథకాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లి కెసిఆర్ కుటుంబ పాలనను పతనం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సిసెల్ మండల అధ్యక్షులు పుట్టల కొమ్ము వెంకన్న, బీసీసెల్ మండలాధ్యక్షుడు కోల పెద్దసైదులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు పుట్టల గురువయ్య, పాల్వా యి నగేస్, యూత్ ఆమనగల్లు గ్రామశాఖ అధ ్యక్షుడు కోల మీనయ్య, కాంగ్రె స్ నాయకులు పెద్దమాం చంటి, శ్రీకాంత్, విజయ్, పృథ్వి పాల్గొన్నారు.

# ప్రవళిక అత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

**- మేరావత్ మునినాయక్**

**తిరుమలగిరి సాగర్, అక్టోబరు 14, ప్రభాతవార్త:**

ప్రవళిక అత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్ అన్నారు. శనివారం తిరుమలగిరి సాగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. హైదరాబాద్ అశోక్‌నగర్‌లో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న ప్రవళిక అత్మహత్యకు అత్మహత్యకు పాల్పడింది. తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులు కోచింగ్‌లకు డబ్బులు ఖర్చు చేసి కష్టపడి ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగులకు నిరాశే మిగగిలిందన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే మన ఉద్యోగాలు మనకు వస్తాయని అశతో కానీ, మనకు చివరికి చావే మిగిలిందని అవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగి అత్మహత్యతో నిరుద్యోగుల కడుపు మండిందని, భారీ ఎత్తున నిరుద్యోగులు రోడ్లపై రావడంతో మళ్లీ తెలంగాణ ఉద్యమాల పరిస్థితులు గుర్చొస్తున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా నిరుద్యోగులు అత్మహత్యలు చేసుకోకుండా అధైర్య పడకుండా, ఏదైతే రాష్ట్ర ప్రభుత్వం కేసీఅర్ మోసం చేశారో వారిని ఓటు అయుధంతోనే ఓడించాలని పేర్కొన్నారు.

# విద్యతోనే సమాజాభివృద్ధి

**వేములపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త:**



సమాజం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ చదువుకోవాలని స్వచ్ఛ హృదయ సేవా వికాస సంస్థ నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ జాన్‌బాబు అన్నారు. మండల కేంద్రంలోని రావులపెంట గ్రామంలో వయోజన విద్య కేంద్రాలను ప్రారంభించి ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరికి విద్యా అందించాలన్నది సంస్థ ఫౌండర్ కమలా చిరంజీవి కోరిక అతని తెలియజేశారు. అనంతరం పలకలు, పుస్తకాలు, పండ్ల చెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సైదమ ్మ శ్రీనివాస్, ఎస్కోల్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు మర్రి రాజరత్నం, సూరి, జాన్సన్, మర్రి ఆనందం, ప్రసన్నకుమార్, నితిన్‌కుమార్, మేల లచ్చయ్య, తరి పుల్లయ్య, ఇంద్రపల్లి సైదులు, బతకూరు సైదులు, ఆవురెండ్ల సైదులు, సైదమ్మ, లక్ష్మమ్మ, కళమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పిహెచ్‌డి పట్టాను సాధించిన మల్లేశం

**రామన్నపేట, అక్టోబరు14 ప్రభాతవార్త**

మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన ఎన్.మల్లేశం బి.ఎన్ శాస్త్రి; ఎ బయోలికల్ స్టడీ (1932-2002) అనే అంశంపై ప్రొఫెసర్ జి.అంజయ్య పర్యవేక్షణలో పి.హెచ్.డి పూర్తి చేయగా శనివారం ఉస్మానియా విశ్వవిద్యాలయం వారు పట్టాను ప్రదానం చేశారు. బి.ఎన్ శాస్త్రి ఇంద్రపాలనగర తామ్రశాసనాలపై పరిశోధన జరిపి విష్ణుకుండినుల చరిత్రను మల్లేశం తిరగరాసాడు. ఈ ఘనతను సాధించిన మల్లేశంను పలువురు ప్రముఖులు అభినందించారు.



# దళితవాడలో దద్దరిల్లిన బతుకమ్మ

**మాడ్గులపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త:**



తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన పూల పండుగ బతుకమ్మ వేడుకలు శనివారం మాడు ్గలపల్లి మండల వా ్యప్తంగా ఘనంగా నిర ్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని చెరువుపల్లి గ్రామంలోని దళితవాడలో మహిళలు తొలిరోజు ఎంగిలిపువ్వు బతుకమ ్మను పేర్చి గౌరమ్మ ఏర్పాటు చేసి బతుకమ్మ పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు. అనంతరం గ్రామంలోని చెరువులో బతుకమ్మలను వదిలేశారు. అంబేద్కర్ చిత్రపటంతో ర్యాలీ తీసి కులమతాలకు అతీతంగా బతుకమ్మ పండుగ చేసుకోవడం ఆనందంగా ఉందని మహిళలు అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, యువతులు పాల్గొన్నారు.

# పెద్దవూరలో బతుకమ్మ సంబరాలు

**పెద్దవూర, అక్టోబర్ 14 ప్రభాతవార్త:**




మండల కేంద్రంలోని రామాలయం ఆవరణలో శనివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ప్రకృతి ప్రసాదించిన తీరొక్క పూలతో బతుకమ్మను అలకరించి ఆట పాటలతో అలరించారు. ఈ కార్య క్రమంలో మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు. మండల కేంద్రంలోని మహిళలు, చిన్నారులు ఆట పాటలలతో ఈ కార్యక్రమం నిర్వహించారు.

## మునుగోడు వార్త

# విగ్రహ ఆవిష్కరణ

**మర్రిగూడ,14అక్టోబర్,ప్రభాతవార్త:**



బిఆర్ఎస్ యూత్ నాయకులు స్వర్గీయ జాల జంగయ్య యాదవ్ విగ్రహాన్ని మర్రిగూడ జెడ్పీటిసి పాశం సురేందర్‌రెడ్డి ఆవిష్క రించారు. జాల జంగయ్య యాదవ్ ప్రథమ వర్థంతి సందర్భంగా మండలం లోని శివన్నగూడెం గ్రామం లోని అంతంపేట రోడ్డు పక్కన ఆయన విగ్రహావిష్కరణ జరిగింది. కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ సంకబుడ్డి మమత నర్సింహా, వార్డు మెంబర్ బొడ్డు రవి, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు పందుల పాండు, సీనియర్ నాయకులు సుంకరి యాదయ్య ,గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

# మర్రిగూడలో బైక్ దొంగల హల్‌చల్

**మర్రిగూడ,14అక్టోబర్,ప్రభాతవార్త:**





మర్రిగూడ మండల కేంద్రంలో బైక్ దొంగల భీబత్సం రోజురోజుకే మితిమీరిపోతుంది. ఎంతో పకడ్బందీగా విధులు నిర్వహిస్తున్న పోలీసులకు సైతం సవాల్‌గా గుర్తు తెలియని వ్యక్తులు బైక్ దొంగతనాలకు పాల్పడుతున్నారు. శుక్రవారం అర్థరాత్రి మండల కేంద్రంలోని వెంటంపేట చంద్రయ్య కుమారుడు ఆంజనేయులుకు చెందిన బుల్లెట్ బైక్‌ను అతి చాకచక్యంగా దొంగిలించారు. చంద్రయ్య ఇంటిముందు ఉన్న బైక్‌ను ఇద్దరు ముసుగు దొంగలు కిందమీద పడుతూ హ్యాండ్ లాక్‌ను బలవంతంగా ఓపెన్ చేసి బైక్‌తో పరారయ్యారు.ఇదంతా సిసిపుటేజిలో రికార్డు అయ్యింది.కాగా బాధితులు మర్రిగూడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ రంగారెడ్డి సంఘటన స్థలానిఇక విచ్చేసి పరిశీలించారు.నిందులను పట్టుకుని చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఇదిలా ఉండగా గత సంవత్సరం 2023 మేనెల 6వ తారీఖున మర్రిగూడ చౌరస్తాలో బైకు దొంగిలించి స్థానిక విజయ గార్డెన్‌లో పడేసి వెళ్లారు.ఆదమరిస్తే బైకులు గల్లంతు అని, ఈ విషయంలో మర్రిగూడ మండల కేంద్రంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక పోలీసులు సూచించారు.

# బెల్టు షాపులపై పోలీసుల దాడులు

**బీబీనగర్, అక్టోబర్ 14 పభాతవార్త**

బెల్టు షాపులపై బీబీనగర్ పోలీసులు శనివారం పెద్ద ఎత్తున దాడులు నిర్వహించి అక్రమంగా నిల్వ చేసిన మద్యంను స్వాదీనం చేసుకున్నట్లు ఎస్ఐ యుగేందర్ తెలిపారు. మండలంలోని బట్టుగూడెం, జంపల్లి గ్రామాల్లో దాడులు నిర్వమించి అక్రమంగా నిల్వ ఉంచిన 11,760 విలువ చేసే 26.4 లీటర్ల మద్యంను స్వాదీనం చేసుకున్నన్లు ఆయన తెలిపారు. అక్రమంగా మద్యంను నిల్వ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బెల్టు షాపుల నిర్వాహకులకు హెచ్చరించారు.

# రూ.50 వేల నగదు కన్నా ఎక్కువ ఉండరాదు : కలెక్టర్

**భువనగిరి ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల ప్రవర్తన నియమావళి, నిబంధనల ప్రకారము ఎవరు కూడా రూ.50వేలు కన్నా ఎక్కువ నగదును తమ వద్ద ఉంచుకొని ప్రయాణం చేయరాదని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జెండగె హనుమంత్ కొండిబా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పోలీసు ఎఫ్ఎస్‌టి బృందాలు తనిఖీలలో స్వాధీనం చేసుకున్న రూ.50వేలకు మంచి నగదు, ఇతర వస్తువులను పరిశీలించి విడుదల చేసేందుకు జిల్లా స్థాయి గ్రీవెన్స్ కమిటీ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లా గ్రీవెన్స్ కమిటీ సభ్యులతో ఆయన శనివారం సమావేశమయ్యారు. విడుదల చేసేందుకు వచ్చిన ఫిర్యాదులు, దరఖాస్తులను కమిటీ కన్వీనర్, జిల్లా సహకార అధికారి కార్యాలయములో గ్రీవెన్స్ కమిటీ పరిశీలిస్తుందని, జిల్లా కార్యాలయ సముదాయంలో జిల్లా సహకార అధికారి కార్యాలయం ఉందని తెఇపారు. ఆధారాలు లేకుండా ఎక్కువ మొత్తంలో నగదు తీసుకెళ్లవద్దని, అలా దొరికిన నగదును సీజ్ చేసి డిపాజిట్ చేస్తామన్నారు. ఎన్నికలకు సంబంధం లేదని సరైన ఆధారాలు చూపిస్తే తిరిగి ఇచ్చేస్తారని, అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, వివాహం ఇతర అవసరాలకు తీసుకెళ్ళేవారు సరైన పత్రాలతో నగదును తీసుకెళ్లాలని సూచించారు. ఆధారాలు లేక సీజ్ అయిన నగదు



విషయమై అప్పీలు చేసుకొనుటకు సరైన ఆధారాలతో దరఖాస్తు చేసుకోవడానికి గ్రీవెన్స్ కమిటీ కన్వీనర్, జిల్లా సహకార అధికారి ఎన్.శ్రీనివాసరావు చరవాణి నెంబర్ 9100115660కు సంప్రదించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి సిహెచ్.కృష్ణారెడ్డి, జిల్లా సహకార అధికారి ఎన్.శ్రీనివాసరావు, జిల్లా ట్రెజరీ అధికారి ఆర్.సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావలిని సమర్ధవంతంగా అమలు చేస్తాం : ఎస్పీ రాహుల్ హెగ్డే



సూర్యాపేట క్రైం, అక్టోబర్ 14, ప్రభాతవార్త : జిల్లా ఎస్పీగా బాధ్యతలు తీసుకున్న రాహుల్ హెగ్డే శనివారం పోలీస్ కార్యాలయం నందు మీడియా సమావేశం నిర్వహించారు. మీడియా ప్రతినిధుల పరిచయ కార్యక్రమం అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో మీడియా ప్రతినిధుల బాద్యత చాలా ఉంటుందని సమన్వయంతో పనిచేస్తూ వాస్తవాలను ప్రజలకు చేరవేయడంలో క్రియాశీలకంగా పనిచేయాలని కోరారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు పోలీస్ సిబ్బంది సిద్దంగా ఉన్నారు. శాంతియుత వాతావరణం లో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా పోలీస్ బందోబస్తు నిర్వహిస్తాం అని తెలిపారు.

# ఈవిఎం గోడౌన్‌ను తనిఖీచేసిన జిల్లా ఎన్నికలఅధికారి



**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ :** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈవిఎం గోడౌన్‌ను జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ ఆర్.వి కర్ణన్ శనివారం తనిఖీచేశారు.త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్‌లోగల ఈవిఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ తనిఖీచేశారు. ముందుగా గోడౌన్ సీల్‌ను పరిశీలించి రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీల్ తీసి లోపలికి వెళ్ళి ఈవిఎం, వి.వి.ప్యాట్లుఉన్న గదిలోపల పరిశీలన చేసి తిరిగి సీల్ వేయించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవ్వరినీ లోపలికి అనుమతించరాదని అధికారులను, సెక్యూరిటీ గార్డ్‌కు తెలిపారు.జిల్లా కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,ఆర్.డి. ఓ రవి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ నుండి పిచ్చయ్య, బిజెపి నుండి పి.లింగస్వామి, సిపిఎం పార్టీ నర్సి రెడ్డి, బి.ఎస్.పి.నుండి వి.యాదగిరి, టి.డి.పి.నుండి కసి రెడ్డి శేఖర్‌రెడ్డి, ఎంఐఎం నుండి షేక్ మెయిన్, కాంగ్రెస్ నుండి అశోక్ ఎన్నికల విభాగం సూపరిం డెంట్ కృష్ణమూర్తి, ఎన్నికల డిటివిజయ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### కౌంటింగ్ సెంటర్ సందర్శించిన కలెక్టర్...

అనిశెట్టి దుప్పలపల్లిలోని గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గోదాంలో ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఆరు నియోజక వర్గాలకు సంబంధించి కౌంటింగ్‌కు కౌంటింగ్ రూంలు,స్ట్రాంగ్ రూంలు ఏర్పాటు సంబంధించి అధికారులకు జిల్లా కలెక్టర్ సూచనలు చేశారు.కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్(రెవెన్యూ)



జె.శ్రీనివాస్,ఆర్‌డిఓ రవి,పి.అర్.ఎస్.ఈ తిరుపతయ్య,సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ.డి.శ్రీనివాసులు,జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు,పౌర సరఫరాల డి.యం.నాగేశ్వరరావు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బిఆర్ఎస్‌పార్టీ నుండి పిచ్చయ్య, బిజెపి నుండి పి.లింగస్వామి, సిపిఎం పార్టీ నర్సి రెడ్డి,బిఎస్‌పినుండి వి.యాదగిరి,టి.డి.పి.నుండి కసి రెడ్డి శేఖర్ రెడ్డి,ఎం.ఐ.ఎం.నుండి షేక్ మెయిన్,కాంగ్రెస్ నుండి అశోక్ ఎన్నికల విభాగం సూపరిం డెంట్ కృష్ణ మూర్తి, ఎన్నికల డి.టి.విజయ్,, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బిక్షమయ్య గౌడ్‌కు సముచిత స్థానం

## -మంత్రి కేటీఆర్ భరోసా



**గుండాల ప్రభాతవార్త:** మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్‌కు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని మంత్రి కేటీఆర్ భరోసా కల్పించారు. శుక్రవారం ఆయన మంత్రి కేటీఆర్‌ను కలిసిన సందర్భంలో హామీ ఇచ్చారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఆలేరు నియోజకవర్గంలో పార్టీ అభ్యర్ధి గెలుపు కోసం మీ సేవలు ఉపయోగించాలని ఆయన కోరారు. ఇదిలా ఉంటే అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, పాడి కౌశిక్ రెడ్డి స్థానంలో ఖాళీ అయ్యే ఎమ్మెల్సీ స్థానంలో నీకు అవకాశం కల్పిస్తామని, అది కుదరని యెడల భువనగిరి పార్లమెంట్ స్థానం నుండి ఎంపీగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించడం జరుగుతుందని మంత్రి కేటీఆర్ స్పష్టమైన హామీ ఇచ్చినట్లు తెలుస్తుంది. శనివారం ఆయన పిసిసి మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య బీఆర్ఎస్ పార్టీలో చేరేందుకు మంత్రి కేటీఆర్ ఆయన నివాసం వెళ్లే సందర్భంలో మంత్రితోపాటు బూడిద బిక్షమయ్య గౌడ్ కలిసి వెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. ఆలేరు నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగిరేలా కృషి చేయాలంటూ బిక్షమయ్య గౌడ్‌కు దశ, దిశ నిర్దేశించారు. స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారల్లో పాల్గొనాలని బిక్షమయ్య గౌడ్‌కు మంత్రి కేటీఆర్ సూచించినట్లు సమాచారం. బిక్షమయ్య గౌడ్‌తో పాటు బిజేపీలో చేరిన కేడర్ తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరేదుకు పక్కా ప్రణాళికలతో పావులు కదుపుతున్నటట్లు తెలుస్తుంది. ఈ ప్రక్రియ మరో వారం రోజుల్లో ప్రారంభం కానున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.

# సీసీ రోడ్డు తొలగింపు పట్ల యాదాద్రి ప్రధాన అర్చకుడిపై కేసు నమోదు



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదగిరిగుట్ట పట్టణ పురపాలక పరిధిలోని యాదగిరిపల్లి స్మశాన వాటికకు వెళ్ళే సీసీ రోడ్డును తొలగించినందుకు యాదాద్రి ప్రధాన అర్చకుడు నల్లందిగల్ లక్ష్మీనరసింహాచార్యులు, అతని ఇద్దరు కుమారులపై కేసు నమోదు అయ్యింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ... యాదగిరిపల్లి స్మశాన వాటిక రోడ్డు గత 30 ఏళ్ళుగా ఆ దారి గుండా స్మశాన వాటికకు జనాలు వెళ్తున్నారు. కాగా గత ఐదేళ్ళ క్రితం రూ.5లక్షలతో అక్కడ ప్రభుత్వం సీసీ రోడ్డు నిర్మాణం చేశారు. అదే దారి పక్కనే యాదాద్రి ప్రధాన అర్చకుడు నల్లందిగల్ లక్ష్మీనరసింహాచార్యులుకు చెందిన హయగ్రీవ దేవాలయం వేద పాఠశాల ఉంది. అయితే ఇన్నాళ్ళుగా స్థబ్దుగా ఉన్న ప్రధానార్చకులు కుటుంబం ఇటీవల ఆ సీసీ రహదారి వేసిన భూమి తమదని, ఆ రోడ్డును తమకు అప్పగించాలని వాదిస్తూ వస్తున్నారు. ఇటీవల గ్రామస్తులతో చర్చలు కూడా నిర్వహించినట్లు చెప్పారు. పురపాలకలో కూడా ఫిర్యాదు చేసినట్టుగా పేర్కొంటున్నారు. అయితే స్మశాన వాటికకు దారి అదే కావడంతో



తొలగించడానికి అటు యాదగిరిపల్లి కాలనీ వాసులు, ఇటు పులపాలక కూడా నిరాకరించినట్టుగా తెలిసింది. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి జేసీబీల సహాయంతో అట్టి సీసీ రోడ్డును ప్రధాన అర్చకులు అతని కుమారులు కలిసి తొలగించారని గ్రామస్తులు ఆందోళనకు దిగారు. ఈ విషయం తెలిసి శనివారం ఉదయం యాదగిరిపల్లి కాలనీ వాసులు నిరసనలు తెలుపుతూ సీసీ రోడ్డు రహదారి తొలగించడం వల్ల స్మశాన వాటికకు ఎలా వెళ్ళాలని, ఇలా దౌర్జన్యానికి పాల్పడిన యాదాద్రి ప్రధాన అర్చకులు, అతని కుమారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ధర్నాతో పాటు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. పోలీసు స్టేషన్, పురపాలక కమీషనర్‌కు ఫిర్యాదు చేశారు. యాదగిరిగుట్ట పురపాలక కమీషనర్ వివరణ ఈ సంఘటనపై పురపాలక కమీషనర్ అజయ్‌కుమార్‌రెడ్డి క్షేత్రస్థాయి పరిశీలన చేసి సంఘటనకు కారణమైన ప్రధానార్చకులు అతని కుమారులపై యాదగిరిగుట్ట పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్నట్లుగా తెలిపారు. యాదగిరిగుట్ట సీఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం యాదగిరిగుట్ట పురపాలక కమీషనర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు యాదాద్రి ప్రధాన అర్చకులతో పాటు వారి కుమారులపై కేసు నమోదు చేస్తూ సీసీ రోడ్డు తొలగించిన జేసీబీ వాహనాలు మూడిటిని సీజ్ చేస్తూ ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లుగా సీఐ రమేష్ తెలిపారు.

# 60 రూపాయలకు కిలో శనగపప్పు



**మోత్కూరు, ప్రభాతవార్త :** రైతు సేవ సహాకార సంఘం మోత్కూర్‌లో శనివారం శనగపప్పు విక్రయ కేంద్రాన్ని ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. బహిరంగ మార్కెట్లో పప్పుల ధరలు విపరీతంగా పెరిగి సామాన్యులకు అందుబాటులో లేక ఎక్కువ ధరకు కొనుగోలు చేయలేకపోతున్న తరుణంలో ప్రభుత్వం హైదరాబాద్ హాకా సంస్థ వారి సహకారంతో శనగపప్పు కొనుగోలు చేసి సంఘ కార్యాలయంలో రూ. 60 లకే కిలో శనగపప్పు విక్రయ కేంద్రంను ఏర్పాటు చేసినట్లు సింగల్ విండో చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి తెలిపినారు. ఈ ప్రాంత రైతులు వినియోగదారులు వినియోగించుకోగలరని తెలిపినారు. ఈ కార్యక్రమంలో రైతబంధు అధ్యక్షులు కొండ సోమమల్లు, మేఘ రెడ్డి, డైరెక్టర్లు పద్మా ముత్యాలు, లక్ష్మయ్య, నాయకులు రమేష్, యాకూబ్ రెడ్డి, సర్పంచులు మధు, తిరుమలేష్, సిఇఓ వరలక్ష్మి, నరహరి తదితరులు పాల్గొన్నారు.